హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	210	230
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.4



ఏడాదంతా సంక్షేమ సందడి

- రుణమాఫీ పథకం కింద రూ.1,750 కోట్ల లబ్ధి
- 6.67 కోట్ల మహాలక్ష్మి ప్రయాణాలు
- ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లకు ఎదురుచూపులు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికల మ్యానిఫెస్టోపైనే ఏడాదంతా ప్రజల్లో ఆసక్తి కొనసాగింది. ఆరు గ్యారెంటీల అమలుకు తొలుత 'ప్రజాపాలన' కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. జనవరి నుంచి మార్చి వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కొనసాగగా, ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో పార్లమెంటు ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రావడంతో ఈ ప్రక్రియకు బ్రేకపడింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)

అప్పటివరకు కేవలం మహాలక్ష్మి పథకం మాత్రమే అమలైంది. స్వల్పంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, గృహజ్యోతి పథకం అమలైంది. పెండింగ్‌లో ఉన్న గత ఏడాది వానాకాలపు రైతుబంధు పెట్టుబడి సాయాన్ని అందజేశారు. మొత్తంగా ఏడాదంతా ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్ల అమలుకోసం ప్రజలు ఎదురుచూశారు. వీటి ల్లో అమలైన వాటితో సందడి వాతావరణం కొనసాగితే, అమలు కాని వాటికోసం ప్రజల్లో ఎదురుచూస్తున్నారు.

5.75లక్షల కుటుంబాలకు గృహజ్యోతి వర్తింపు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ కింద జీరో బిల్లులు ఇస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 2,32,215 విద్యుత్ కనెక్షన్లు, యాదాద్రి జిల్లాలో 1,56,234 కనెక్షన్లు, సూర్యాపేట జిల్లాలో 1,87,342 కనెక్షన్లకు ఈ పథకం వర్తిస్తోంది. మొత్తం ఉమ్మడి జిల్లాలో ఈ పథకం కింద 5,75,791 మంది లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందుతోంది.

రూ.500కే సిలిండర్‌తో 5.96లక్షల కుటుంబాలకు లబ్ధి

ఉమ్మడి జిల్లాలో రూ.500కే సిలిండర్ పథకం కింద 5,96,702కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ పథకం కింద బీపీఎల్ పరిధిలోకి వచ్చే మహిళలను గుర్తించారు. నల్లగొండ జిల్లాలో 2,34,294 మంది, సూర్యాపేట జిల్లాలో 1,87,196, యాదాద్రి జిల్లాలో 1,75,212 మందికి గ్యాస్ సిలిండర్ మంజూరవుతోంది.

'మహాలక్ష్మి' ప్రయాణాలు 6.67కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీల్లో కీలకమైన మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ కింద ఇప్పటివరకు 6.67లక్షల మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. వీరందరికీ జీరో టిక్కెట్లు...

- మిగతా 4వ పేజీలో...

రూ.1,750 కోట్ల రుణమాఫీ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రూ.2లక్షల రైతు రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో విడతల వారీగా ఈ పథకాన్ని అమలు చేశారు. ఇప్పటివర కు మొత్తం 4,75,600 మంది రైతులకు రూ.1,750.65కోట్ల రుణమాఫీ పూర్తయింది. అయితే ఇంకా సుమారు 20వేల మంది వరకు రైతులకు అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాలు, ఆధార్ సీడింగ్ లేకపోవడం, ఉమ్మడి కుటుంబం కలిగి ఉండడం, జాయింట్ అకౌంట్లు వంటి తదితర కారణాలతో రుణమాఫీ అందని రైతులు ఆందోళనలో ఉన్నారు.

విద్యలో మతతత్వ విధానాలను విడనాడాలి

- టీఎస్‌యూటీఎఫ్ ముగింపు సమావేశాల్లో నేతలు
- పలు తీర్మానాలకు ఆమోదం



నల్లగొండలో మహాసభల ముగింపు అనంతరం క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యలో మతతత్వ విధానాలను విడనాడి శాస్త్రీయ బోధన విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని సోమవారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ ముగింపు సమావేశాల్లో పలువురు నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక ముగింపు సందర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. 317జీవో బాధితులకు న్యాయం చేయాలని, ఖాళీగా ఉన్న జీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. జేఎల్ పదోన్నతులకు 40శాతం కోటాను పునరుద్ధరించి ప్రక్రియ చేపట్టాలని, 223 జీవోను రద్దు చేయాలన్నారు. అన్ని అప్‌గ్రేడ్ పాఠశాలలకు అవసరమైన పోస్టులు మంజూ రు చేయాలని డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా 5,571 పీఎస్‌హెచ్ఎం పోస్టులు మం జూరు చేయాలని, డీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు పీఎస్ హెచ్ఎం అర్హత కల్పించాలన్నారు. రూ.398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ అమలు చేయాలని, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కాంట్రాక్ట్ విధానం అమలు చేయాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు పనిభారాన్ని బట్టి అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ప్రతీ నెల సకాలంలో బిల్లులు చెల్లించడానికి గ్రీన్‌ఛానల్ విధానాన్ని పాటించాలన్నారు. గురుకుల పాఠశాలలో మెనూ, అకాడమిక్ తదుపరి విషయాల్లో ఏకీకృత విధానం కోసం కామన్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్.రాములు, లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సోమశేఖర్, వెంకట్, సత్యానంద్, నాగమణి, జ్ఞానమందిరి, బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, ఎడ్ల సైదులు, నలప రాజు వెంకన్న, ఎర్రనాగుల సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా చావ రవి



టీఎస్ యూటీఎఫ్ 2024-26 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడిగా చావ రవి, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకట్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా కె.జంగయ్య, సీహెచ్.దుర్గభవాని, కోశాధికారిగా లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా సీహెచ్.రాములు, సోమశేఖర్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, వి.శాంతకుమారి, జి.సమ్మారావు, జి.సత్యానంద్, జి.నాగమణి, బి.రాజు, కె.రంజిత్‌కుమార్, ఎస్.రవిప్రసాద్ గౌడ్, ఎస్.మల్లారెడ్డి, కె.రవికుమార్, జీ.శ్రీధర్, సింహాచలం, జ్ఞానమంజరి, ఎన్.వెంకటప్ప ఎన్నికయ్యారు.

ఆపరేషన్ చబూత్రలో 103 మంది అదుపులోకి

- 90 బైక్‌లు, ఆరు కార్లు, రెండు ఆటోలు, 58 సెల్ ఫోన్లు స్వాధీనం
- 73 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు
- డీఎస్పీ కొలను శివరాంరెడ్డి



పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అకారణంగా రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి హెచ్చరించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి నల్లగొండ పట్టణంలో వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో కలిసి ఆపరేషన్ (చబూత్ర) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుగులపై కూర్చుని బాతకానీలు కొట్టడంతో పాటు రోడ్లపై ఇష్టానుసారంగా బైక్‌లపై తిరుగుతూ కాలనీ వాసులకు ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. నల్లగొండ పట్టణాన్ని జల్లెడ పట్టామని, యాంటినార్కోటిక్స్ స్నిఫ్ఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించామన్నారు.

రోడ్లపై అవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 103 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. అలాగే వారి నుంచి 90 బైక్‌లు, ఆరు కార్లు, రెండు ఆటోలు, 58 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని 73 మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బైక్‌లపై ఇష్టానుసారంగా తిరిగినా, కాలనీ వాసులకు ఇబ్బందులు కలిగించినా, గొడవలు సృష్టించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 31న స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. యాక్సిడెంట్ ఫ్రీ, ఇన్సిడెంట్ ఫ్రీ నల్లగొండగా చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రాజు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తు చేసుకోని వారు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంపీడీవో, మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని అధికారుల సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా వివిధ కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీవో కార్యాలయంలో, మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి 31లోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 'ప్రజావాణి' ఫిర్యాదులను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. ఫిర్యాదుదారులు ఎక్కువ సార్లు తిరగకుండా పరిష్కారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలన్నారు. 'ప్రజావాణి'లో 66మంది ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్వో అమరేందర్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

బీఆర్ఎస్ హయాంలో 2022-23లో అమృత్ స్కీం-2 కింద మంజూరైన రూ.216 కోట్ల పనులను నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్‌ను అఖిల పక్షం నాయకులు కలిసి విన్నవించారు. సోమవారం 1, 2, 3, 18, 19 వార్డుల ప్రతినిధులు సంబంధిత బ్రోచర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి ట్యాంకుల నిర్మాణం, టీయూఎఫ్ఐడీసీ కింద మంజూరైన రూ.55కోట్ల సిమెంట్ రోడ్ల పనులు, పానగల్ పచ్చల, ఛాయా సోమేశ్వరాలయం, ఉదయ సముద్ర ప్రాజెక్టు అభివృద్ధి, శిల్పారామం అభివృద్ధికి మంజూరైన రూ.139 కోట్లను దారిమళ్లించారని ఆరోపించారు. పట్టణంలో సిమెంటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అధ్వాన్నంగా ఉందని, నాణ్యతగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 3, 18, 19 వార్డులకు మంజూరైన రోడ్లు బురదమయంగా ఉన్నాయని, దారిపై మొరం పోయడం, హైమాస్ట్ లైట్లు, ఎల్ఈడీ లైట్లు వెంటనే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, వెంకట్‌రెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, ముశం దశరథ, జి.కిషన్, నిమ్మనగోటి శ్రీను, పెరిక యాదయ్య, శాగంటి రాములు, పేర్ల అశోక్, బొజ్జ యాదయ్య, బొజ్జ వెంకన్న, వెంకటేశ్, గిరి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

గుండ్రాంపల్లి గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



పుస్తకాలను అందజేస్తున్న కవి యాకూబ్

చిట్యాలరూరల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరిగిన బుక్ ఫెయిర్‌కు వచ్చిన పుస్తకాలను చిట్యాల మండలం గుండ్రాంపల్లిలోని గ్రంథాలయం సమాచార కేంద్రానికి బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకూబ్ సోమవారం అందజేశారు. బుక్‌ఫెయిర్‌కు సుమారు వివిధ రకాల 250 పుస్తకాలు రాగా, ఆ పుస్తకాలను గ్రామీణ ప్రాంతాల్లోని గ్రంథాలయానికి ఇస్తే ఉపయోగపడతాయని యాకూబ్ నిర్ణయించారు. ఈ మేరకు గుండ్రాంపల్లి గ్రంథాలయానికి సుమారు 250 పుస్తకాలను గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ కార్యదర్శి ఆర్.వాసు, పి.నారాయణరెడ్డి, ఆందోజు నాగభూషణం, పాల్గొన్నారు.



నల్లగొండ సభలో మాట్లాడుతున్న రాజా

సోషలిస్టు దేశమే లక్ష్యంగా బలపడాలి

- పల్లెపల్లెకు పార్టీని విస్తరించాలి
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా
- నల్లగొండ గడ్డకు లాల్‌సలామ్ : సురవరం సుధాకర్‌రెడ్డి
- అట్టహాసంగా సీపీఐ శతవార్షిక బహిరంగసభ

దేశాన్ని ఫాసిస్టు శక్తుల నుంచి కాపాడి, సోషలిస్టు దేశంగా కొనసాగించడమే లక్ష్యంగా సీపీఐ బలపడాల్సిన తరుణం ఆసన్నమైందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ.రాజా పిలుపునిచ్చారు. సీపీఐ శతవార్షికోత్సవ సందర్భంగా సోమవారం నల్లగొండలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి బహిరంగసభలో ఆయన మాట్లాడారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయినా, రాజ్యాంగంలో అంబేడ్కర్ సూచించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం ఏర్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికీ దళితులు, ఆదివాసీలపై దాడులు, అఘాయిత్యాలు జరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం రూపొందించిన మహనీయుడు అంబేడ్కర్‌నే అవమానిస్తూ కేంద్ర హోం మంత్రి మాట్లాడారని, ఆయన క్షమాపణలు చెప్పకపోతే రోడ్లపైన తిరగలేరని హెచ్చరించారు. సీపీఐ వందో వార్షికోత్సవం సందర్భంగా పార్టీ బలపడాల్సిన అవసరముందని, ప్రతీ పల్లెకు, ప్రతీ పట్టణానికి, నగరంలో మూలమూలలకు పార్టీ కార్యకర్తలు వెళ్లాలని, ప్రజా సమస్యలపై, ఇబ్బందులపై పోరాటాలు చేయాలని, పార్టీని విస్తృతపరచాలని సూచించారు. దేశం పలు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఈ సందర్భంలో కమ్యూనిస్టులు బలపడడం అవసరమని పేర్కొన్నారు.

మహనీయుల గడ్డ నుంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్‌రెడ్డి

రావినారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ధర్మభిక్షం, బీఎన్‌రెడ్డి వంటి మహనీయులు ప్రాతినిధ్యం వహించిన గడ్డ నుంచి తనను పార్లమెంటుకు రెండుసార్లు ఎన్నుకున్న నల్లగొండ ప్రజలకు కృతజ్ఞతలని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఫాసిజం, క్రోనీ క్యాపిటలిజం బలపడ్డ ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు అవసరమని, పార్టీని మూలమూలలకు తీసుకెళ్లి ప్రజల కోసం పోరాడాలని, ప్రజల్ని చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక నిజాం రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని, వెట్టిచాకిరీ రద్దు చేయాలని, భూస్వామ్యవ్యవస్థ రద్దు చేయాలని సీపీఐ పోరాడిందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించి దేశానికి స్ఫూర్తిగా నిలిచిన గడ్డ నల్లగొండ అని కొనియాడారు. ఆ స్ఫూర్తితోనే తన ఆరోగ్యం సహకరించకపోయినా, ఈ సభకు వచ్చానని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, తెలంగాణ...

- మిగతా 5వ పేజీలో...



బహిరంగ సభకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

విషం వెదజల్లే కంపెనీలు పెడితే సహించం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల



గ్రామ సభలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

మునుగోడు రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పచ్చని పల్లెలపై కాలుష్యం వెదజల్లే ప్రైవేట్ ఫార్మా కంపెనీలు, కోళ్ల పరిశ్రమలు పెడితే సహించేంది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కోతులారం గ్రామంలో నివాసాల పక్కనే కోళ్ల పరిశ్రమ ఏర్పాటుపై గ్రామ ప్రత్యేక అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. ఈ సభలో జాజుల మాట్లాడుతూ ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ అధికారులు వ్యహరించాలని, ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కోతులారంలోనే కాదు నియోజకవర్గంలో ఎక్కడ విషాన్ని వెదజల్లే ఫార్మా కంపెనీలు గానీ, కోళ్ల పరిశ్రమలుగానీ పెడితే తాము వ్యతిరేకిస్తామన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వట్టికోటి శేఖర్, గ్రామ కార్యదర్శి బాబు, మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, జక్కలి లోకేష్, జాజుల వెంకటేష్, పందుల అంజయ్య, వట్టికోటి వెంకటేష్, గురిజా నర్సింహగౌడ్, జాలబచ్చి ప్రసాద్‌యాదవ్, పాల్గొన్నారు.

వెండితెరపై ఇక్కత్ వస్త్రాలు

- హీరో వస్త్రాలుగా భూదాన్ పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు
- గతంలో బాహుబలి సినిమాలో హీరో ప్రభాస్
- తాజాగా పుష్పా-2లో అల్లు అర్జున్
- యూత్ క్రేజ్‌తో పెరిగిన డిమాండ్

(ఆంధ్రజ్యోతి-భూదాన్‌పోచంపల్లి)

భూదాన్‌పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు వెండితెరపై తళుక్కుమంటున్నాయి. ఇటీవల విడుదలై ప్రపంచవ్యాప్తంగా రికార్డులు సృష్టిస్తోన్న సుకుమార్ దర్శకత్వంలో రూపొందించబడిన 'పుష్పా-2' సినిమాలోనూ ఇక్కత్ వస్త్రాలు మెరిశాయి. పోలీస్ ఆఫీసర్ బన్వర్‌సింగ్ షెకావత్‌తో 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకున్నావా, పుష్ప అంటే వైల్డ్ ఫైర్ ' అనే డైలాగ్ చెప్పినప్పుడు హీరో అల్లు అర్జున్ బీరపువ్వు రంగు పోచంపల్లి ఇక్కత్ సీకో పట్టు షర్ట్‌ను ధరించారు. ఈ సన్నివేశంలో హీరో అల్లు అర్జున్ ధరించిన వస్త్రాలు ప్రస్తుతం ఫ్యాషన్ రంగంలో ట్రెండింగ్‌గా మారడంతో ఇక్కత్ వస్త్రాలకు డిమాండ్ పెరిగింది. అలాంటి వస్త్రాలు పోచంపల్లి మార్కెట్‌లోని వస్త్ర దుకాణాల్లో నిల్వలు పెంచారు. అయితే పుష్ప-2 సినిమా షూటింగ్‌ను పోచంపల్లిలో మూడు రోజుల పాటు నిర్వహించారు. ఆ సందర్భంగా పోచంపల్లికి వచ్చిన చిత్ర యూనిట్ ఇక్కడి దుకాణాల్లో ఇక్కత్ వస్త్రాలు కొనుగోలు చేసి ఉంటారని వ్యాపారులు తెలిపారు. కాగా, పుష్ప-2 సినిమాలో హీరో అల్లు అర్జున్ ధరించిన ఇక్కత్ డిజైన్ చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి.



పుష్పా-2 సినిమాలో హీరో అల్లు అర్జున్ ధరించిన పోచంపల్లి ఇక్కత్ షర్ట్





బాహుబలి సినిమాలో హీరో ప్రభాస్

బాహుబలి సినిమాలో హీరో ప్రభాస్ సైతం పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ధరించి అలరించారు. తద్వారా మార్కెలో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు మరింత ప్రాచుర్యం లభించింది. మార్కెట్లో పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలకు బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. పోచంపల్లి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సినిమా రంగంతో పాటు ఫ్యాషన్ డిజైనర్లు సైతం ప్రాచుర్యం తేవాలని స్థానికులు కోరుతున్నారు.

సినిమా హీరోలు ధరించిన ఇక్కత్ వస్త్రాలకు డిమాండ్


సినిమాలో హీరోలు ధరించిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. గతంలో బాహుబలి సినిమాలో హీరో ప్రభాస్, ఇటీవల పుష్పా-2 సినిమాలో హీరో అల్లు అర్జున్ ధరించిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు బహుళ ప్రచారంలోకి వచ్చాయి. హీరో ధరించే దుస్తువులపై యువత క్రేజ్ పెంచుకుంటోంది. దీంతో ఇక్కత్ వస్త్రాలను అదే డిజైన్లు కలిగిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొంత మేరకు ఈ వస్త్రాలు బాగా అమ్ముడవుతున్నాయి.



ఇక్కత్ వస్త్రాలను చూపుతున్న వస్త్ర వ్యాపారి తాటి అర్చన

ఇళ్ల స్థలాల విషయంలో
కోర్టు తీర్పు నిరాశపర్చింది

మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న కే శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశంలో జర్నలిస్టులకు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను ఒకే తాటిపైకి తెచ్చి ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరాశ పర్చిందని, ఈ విషయంలో వాస్తవాలను గ్రహించకుండా తీర్పు ఇవ్వడం బాధాకరమని మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అధికారులతో పాటు స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను కలిపి తీర్పు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. దేశంలో జర్నలిస్టులందరికీ ఒకేరకమైన వేతనాలు అంటూ ఏమీలేవని, జర్నలిస్టుల విషయంలో వేతన వ్యవస్థ చాలా దారుణంగా ఉందన్నారు. దీనిని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకరానున్నట్లు తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు సైతం రూ.10లక్షల ఆరోగ్యబీమా వర్తించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు కొంతమందికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. హెల్త్‌కార్డుల ద్వారా వైద్యం చేసిన ఆస్పత్రులకు సుమారు రూ.700 కోట్ల నుంచి రూ.800కోట్లు బాకీ ఉన్నందున కొన్ని ఆస్పత్రులు వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.200కోట్ల వరకు చెల్లించిందన్నారు. రోజురోజుకు మీడియాపై దాడులు పెరిగిపోతున్నాయని దీనికి అనైక్యత కారణమన్నారు. స్మాల్ మీడియాలో కూడా మంచి సంస్థలు ఉన్నాయని, వాటికి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక పాలసీని తీసుకరానుందని తెలిపారు.

హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురి అరెస్ట్



విలేకరుల సమావేశంలో నిందితులను చూపుతున్న సీఐ బీసన్న, ఎస్ఐలు సంపత్, వీరబాబు

నాగార్జునసాగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి):హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సీఐ బీసన్న తెలిపారు. సోమవారం సాగర్ పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెద్దవూర మండలం నాయనివానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్(24) ఈ నెల 23న తిరుమలగిరి(సాగర్) మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తల పంచాయితీకి హాలియాకు వెళ్లాడు. అదే పంచాయితీ మాట్లాడటానికి అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మేకల సతీష్, రామకృష్ణ, మోతగానీ కోటేష్, కనకరాజు బ్రహ్మయ్య, దుగ్యాల మహేందర్ కూడా వచ్చారు. అందరు కలిసి హాలియాలో పంచాయితీ మాట్లాడుతుండగా మేకల సతీష్, మేకల పవన్‌ల మధ్య గొడవ జరిగింది. పంచాయితీ అనంతరం మేకల పవన్ సాయంత్రం పెద్దవూరకు తిరిగి వెళ్లాడు. హాలియాలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకున్న మేకల సతీష్ అతడి స్నేహితులు అంతా కలిసి పవన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం అదే రోజు సాయంత్రం ఐదుగురు కలిసి సాయంత్రం పెద్దవూర మండలం ముసలమ్మచెట్టు వద్దకు కారులో కర్రలు, బీరు బాటిల్‌లతో వచ్చారు. పవన్‌ను రెచ్చగొట్టే మాటాలు మాట్లాడి ముసలమ్మచెట్టు వద్దకు పిలిపించారు. పవన్ అక్కడికి చేరుకోగానే అనుకున్న ప్రకారం విచక్షణరహితంగా దాడి చేశారు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు విడిపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పెద్దవూర ఎస్ఐ పోలీస్ వాహనంలో అక్కడకు చేరుకున్నారు. గమనించిన ఐదుగురు కారులో పరారయ్యారు. పవన్ ఫిర్యాదుమేరకు ఎస్ఐ వీరబాబు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. పరారీలో ఉన్న నిందితులు ఆదివారం సమ్మక్క-సారక్క జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి కారు, ఫోన్, పవన్‌ను కొట్టడానికి వాడిన కర్రలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కేసును ఛేదించడంతో సహకరించిన ఎస్ఐలు వీరబాబు, ఎస్ఐ సంపత్, సిబ్బంది వెంకటేశ్వర్లు, కిషన్, హరిలాల్, రాంకోటి, గంగాధర్, శ్రీకాంత్‌లను సీఐ అభినందిచారు.

లారీ ఢీకొని పురోహితుడు మృతి

దామరచర్ల, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : లారీ ఢీకొని వృద్ధ పురోహితుడు మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ గోపయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇర్కిగూడెం గ్రామానికి చెందిన ఇరుగంటి అమర్నాథ్‌శాస్త్రి(75) స్థానికంగా ఉన్న ఆలయంలో పూజారిగా చేస్తున్నాడు. సోమవారం కిరాణ సరుకుల నిమిత్తం దామరచర్లకు వచ్చాడు. సరుకులు తీసుకున్న అనంతరం బస్టాండ్ సమీపంలోని రహదారి దాటుతున్న క్రమంలో గుంటూరు నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ వేగంగా అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమర్నాథ్‌శాస్త్రికి తీవ్రగాయాలు కాగా 108వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. అమర్నాథ్‌శాస్త్రి కుమార్తె పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గోపయ్య తెలిపారు.

కారు ఢీకొని కొత్తగూడెం మాజీ సర్పంచ్..



జాన్‌రెడ్డి(ఫైల్)

మాడ్గులపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఒకరు వ్యక్తి మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామశివారులో ఆదివారం రాత్రి జరిగింది. ఏఎస్ఐ జాఫర్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం జాన్‌రెడ్డి(40), కొండా సైదులు పొలం వద్దకు వెళ్లి బైక్‌పై తిరిగి వస్తూ రోడ్డును దాటుతుండగా మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు, 108 వాహనానికి సమాచారం అందించడంతో వెంటనే ఇద్దరిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు జాన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించాలని సూచించడంతో కుటుంబసభ్యులు హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి జానారెడ్డి మృతి చెందారు. సైదులు గాయాలతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జాన్‌రెడ్డి భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జాఫర్ తెలిపారు. జాన్‌రెడ్డి మృతదేహానికి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. జాన్‌రెడ్డికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

లారీ, ఆటో ఢీ : నలుగురికి తీవ్రగాయాలు

తిరుమలగిరి రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ఆటో పల్టీ పట్టింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. తొండ గ్రామశివారు రైతువేదిక సమీపాన తిరుమలగిరి నుంచి తొర్రూర్ వైపుగా వెళ్తున్న లారీని అటుగా వెళ్తున్న ఆటోను ఢీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో పల్టీ కొట్టడంతో డ్రైవర్ అనరాసి సురేష్, అతడి భార్య, ఇద్దరు పిల్లలు తీవ్రగాయాలపాలయ్యారు. అనంతారం గ్రామానికి చెందిన అనరాసి సురేష్ తమ పిల్లలకు అనారోగ్యంగా ఉండటంతో కొడకండ్ల ఆసుపత్రిలో చూపించిడానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పత్తి కొనుగోలు నిలిపివేతపై రైతుల నిరసన

కొండమల్లేపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తమ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పరిధిలోని శివ గణేష్ కాటన్ మిల్లు ఎదుట ప్రధాన రహదారిపై రైతులు సోమ వారం ఆందోళనకు దిగారు. వరుస సెలవులు కావడంతో శివగణేష్ కాటన్ మిల్లులో పత్తి విక్రయించడానికి పీఏపల్లి, నేరేడుగొమ్ము, చందంపేట, గుర్రంపోడు మండలాల నుంచి దాదాపుగా 40 లారీలు, ట్రాక్టర్లలో పత్తి లోడ్‌లతో రైతులు వచ్చారు. అయితే సీసీఐ సర్వర్ మొరాయిస్తోందని అధికారులు పత్తి కొనుగోలును నిలిపివేశారు. దీంతో రైతులు పత్తి కొనుగోలు చేయాలని రోడ్డుపై ఆందోళనకు దిగారు. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా మిల్లులకు సెలవు ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోందని రైతులు పేర్కొంటున్నారు. వర్షం కురిస్తే పత్తి తడిస్తే తమ పరిస్థితి ఏంటని రైతులు ప్రశ్నించారు. రైతుల ఆందోళనలతో సుమారు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న సీఐ ధనుంజయ్య ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పడంతో వారు ఆందోళనను విరమించారు.





కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామ ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు, రైతులతో మాట్లాడుతున్న సీఐ ధనుంజయ్య

వివాహిత బలవన్మరణం



మాధవి(ఫైల్)

భూదాన్‌పోచంపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలో గ్రామంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంస్థాన్‌నారాయణపురం మండలం వాయిలపల్లి జనగాం గ్రామానికి చెందిన నర్ర నాగరాజు వడ్డెరి పనినిమిత్తం 13ఏళ్ల క్రితం దేశ్‌ముఖి గ్రామానికి వలస వచ్చి నివాసముంటున్నాడు. కూలీపనిలో భాగంగా నాగరాజు ప్రమాదవశాత్తు కాలును పోగొట్టుకున్నాడు. కృత్రిమకాలుతో అతడు కూలీ పనికి వెళ్తుంటాడు. దివ్యాంగుడైన నాగరాజుకు 2017లో మాధవి(23) వివాహమైంది. వీరికి రెండేళ్ల బాబు, 10 నెలల పసిపాప ఉంది. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయాన భర్త, అత్త కూలీ పనికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయాన ఇంట్లో ఉన్న బాబుని బయటకు ఆడుకునేందుకు వెళ్లమని చెప్పి తలుపు గడియ పెట్టుకుంది. దూలానికి ఉరి వేసుకుంది. ఇంటిపక్కల వాళ్లు బాబు ఒక్కడే ఉండడాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా మాధవి వేలాడుతూ కనిపించింది. దీంతో ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ భాస్కర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని చేరుకున్నాడు. భర్త నర్ర నాగరాజు ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మాధవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కాగా ఆమె మృతికి కారణాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

ఫోర్జరీ కేసులో ఇద్దరి అరెస్ట్

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్, అంజయ్యగౌడ్‌లు పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని తమ భూములకు సంబంధించి 40 ఫీట్ల రోడ్డు 2018లో చౌటుప్పల్ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీనివాస్‌గుప్తా అనుమతి ఇచ్చాడని నకిలీ అనుమతి పత్రాన్ని తయారుచేశారు. ఈ పత్రంతో 40 ఫీట్ల రోడ్డు వేశారు. తాను ఆ రోడ్డుకు అనుమతి ఇవ్వలేదని శ్రీనివాస్ గుప్తా ఇటీవల పోలీసులకు ఫిర్యాదుచేశాడు. విచారణ నిర్వహించిన పోలీసులు నకిలీ పత్రంగా ధ్రువీకరించి మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌లను అరెస్టుచేశారు. చౌటుప్పల్‌లో జడ్జి ఇంటి ఎదుట హాజరుపరిచారు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నల్లగొండ జైలుకు రిమాండ్ చేశారు. అంజయ్యగౌడ్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మన్మథకుమార్ తెలిపారు

ఏడాదంతా సంక్షేమ సందడి

(3వ పేజీ తరువాయి)

అందజేశారు. మహిళలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్‌కార్డు ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణ సదుపాయం కల్పించారు. ఉమ్మడి జిల్లాలోని ఏడు డిపోల పరిధిలో మొత్తం ఇప్పటివరకు 6.67కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారు. దేవరకొండ డిపోలో 1.24కోట్లు, కోదాడ డిపోలో 0.81కోట్లు, మిర్యాలగూడ డిపోలో 1.04కోట్లు, నల్లగొండ డిపోలో 1.02, నార్కట్‌పల్లి డిపోలో 0.23కోట్లు, సూర్యాపేట డిపోలో 1.32కోట్లు, యాదగిరిగుట్ట డిపోలో 0.99కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ ఆదాయం కోల్పోతుందని ప్రతిపక్షాలు పేర్కొంటుంటే ఆర్టీసీ మాత్రం ఆదాయం పెరిగిందని చెబుతోంది.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరం

ఆరు గ్యారెంటీల్లో మరో కీలకమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇటీవలే పట్టాలెక్కింది. ఈ పథకం కింద అర్హులను గుర్తించేందుకు ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సర్వేచేపట్టారు. సర్వే సందర్భంగా నిరుపేదలను గుర్తించే సమయంలో గ్రామస్థాయిల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీల్లో స్థానం కోసం కాంగ్రెస్ నాయకులు పోటీలుపడడం, జాబితాలో తమ అనుచరులు, ఇతర సానుభూతిపరుల పేర్లుండేలా చూడాలని తాపత్రయపడుతున్నారు. అయితే గతంలో లబ్ధిపొందినవారిని ఈ పథకంలో చేర్చకపోతుండడంతో కొంత ఆందోళన కనిపిస్తోంది.

మహిళలకు రూ.2,500 కానుక కోసం ఎదురుచూపు

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఇచ్చిన మరో కీలక హామీ మహిళలకు నెలకు రూ.2,500 ప్రోత్సాహకం ఎప్పుడిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. వీటితో పాటు సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంచుతామని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామనే హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి నెలకొంది.

యాసంగికి 'రైతుభరోసా'?

రైతుబంధు స్థానంలో రైతుభరోసా పేరుతో పెట్టుబడి సాయంగా ఎకరాకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలుకు ఇటీవలే ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీంతో యాసంగికి రైతు భరోసా' వస్తుందనే ధీమా రైతుల్లో ఉంది. ఉమ్మడి జిల్లాలో రైతుబంధు పథకం కింద సుమారు 9.50లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. సాగులో లేని భూములు, 10 ఎకరాల సీలింగ్ విధిస్తే లబ్ధిదారుల్లో కోతపడనుంది.

అంతర్ జిల్లా దొంగల అరెస్టు



విలేకరులో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. నిందితుల నుంచి రూ.10లక్షల విలువైన బంగారు ఆభరణాలు, సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ డి విజనల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు నార్కట్‌పల్లి ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్ తన సిబ్బందితో కలిసి నల్లగొండ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో నల్లగొండ నుంచి చిట్యాల వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న టీజీ23టీ0678 నంబర్ కలిగిన ఆటోలోని ఇద్దరు వ్యక్తులను విచారించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పోతాయిగడ్డకు చెందిన సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్ గ్యాస్ రిపేరింగ్ టెక్నీషియన్, సిరిసిల్ల జిల్లా పెద్దబజార్‌కు చెందిన సుందరికారి సతీష్ ఆటో డ్రైవర్‌గా చెప్పారన్నారు. వీరు ఇద్దరు కలిసి పగలు పూట రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లలో వివిధ జిల్లాల్లో చోరీ చేసిన సొమ్మును విక్రయించేందుకు వెళ్తున్నట్లు అంగీకరించారన్నారు. గతంలో చోరీ కేసులో అరెస్టు అయి కరీంనగర్ జైలుకి వెళ్లినప్పుడు అక్కడ పరిచయమైన సిరిసిల్లకు చెందిన సుందరికారి సతీష్ సహకారంతో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారన్నారు. వీరు ఇద్దరు కలిసి ఈ ఏడాది సెప్టెంబరు 25న కరీంనగర్ జైలు నుంచి బెయిల్‌పై వచ్చి నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం, మాద ఎడవల్లిలోని రెండు ఇళ్లలో, మోత్కూరు పీఎస్ పరిధిలో ఒక ఇంట్లో, కల్వకుర్తి పీఎస్ పరిధిలో ఒక బైక్ చోరీ చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. చోరీ చేసిన సొత్తును సిరిగిరి సాయిబాబాకి కరీంనగర్ జైలులో పరిచయం అయిన సిరిసిల్ల జిల్లాకు చెందిన సుందరికారి సతీష్ సహకరించగా వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ నేరాలకు సంబంధించి నాలుగు కేసులలో 8.25 తులాల బంగారు ఆభరణాలు, టీఎస్ 31ఎ3083, టీజీ 23 టీ 0678 బజాజ్ ఆర్ఈ ఆటోను (రూ.10లక్షల విలువ కలిగిన) వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

సాయికుమార్ పాత నేరస్తుడే 40 చోరీ కేసుల్లో నిందితుడు

పట్టుబడిన నేరస్తులలో మోత్కూరు మండలం పోతాయిగడ్డకు చెందిన సిరిగిరి సాయిబాబా పాత నేరస్తుడని డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. సాయిబాబాపై తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలు కేసులు నమోదయ్యాయని, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, వరంగల్, జనగాం, కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలో సుమారు 40 దొంగతనాల కేసులలో నిందితుడుగా ఉండి జైలుకుపోయి బెయిల్‌పై వచ్చాడన్నారు. అయినా సాయిబాబా ప్రవర్తనలో మార్పు రాక వ్యసనాలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నార్కట్‌పల్లి ఇన్‌చార్జి సీఐ వెంకటయ్య, నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతికుమార్, హెచ్‌సీ రాము, పీసీలు శివశంకర్, తిరుమల్, గిరిబాబు, సత్యనారాయణ, అఖిల్, మహేష్, సాయికుమార్‌లను ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.

నేటి దావత్‌కు రిసార్ట్‌లన్నీ ఫుల్

- ముందస్తు నోటీసులు ఇచ్చినా పట్టించుకోని యాజమాన్యాలు

బొమ్మలరామారం, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని డిసెంబరు 31వ తేదీ వేడుకలకు రిసార్టులన్నీ ముందే బుక్కయ్యాయి. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ద్వారా రిస్టార్ట్ యజమానులకు ముందస్తుగానే నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ ఆ యజమాన్యాలు నోటీసులు పక్కనపెట్టి పార్టీల కోసం బుక్ చేసుకుంటున్నట్లు సమాచారం. మండలకేంద్రంతో పాటు రామాపుర్, జలాల్‌పూర్, రామలింగంపల్లి, మల్యాల, మైసిరెడ్డిపల్లి గ్రామాల్లో రిసార్టులు ఉన్నాయి. ఈ రిసార్టుల ఏర్పాటు కోసం ఎలాంటి అనుమతులు లేవని, నాలా కన్వెన్షన్ లాంటి చేయకుండానే నిర్మించారని, రోజుకు రూ.20వేల నుంచి రూ.30వేల వరకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా అద్దెకు ఇస్తున్నట్లు పరిసరాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నెల 31వ తేదీ పార్టీల కోసం సుమారు రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు బుకింగ్ అయినట్లు తెలుస్తోంది. రాచకొండ సీపీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ, ఎస్‌వోటీ టీంలు ముందస్తుగానే అన్ని రిసార్టులను సందర్శించి 31వ తేదీకి ఎలాంటి అద్దెలకు ఇవ్వొద్దని ముందస్తుగా నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

మమ్మల్ని చావనివ్వండి

- టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మొదటి భార్య జ్యోతి
- ఫ్లెక్సీతో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట నిరసన



ఫ్లెక్సీతో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఐ మహేందర్ మొదటి భార్య జ్యోతి

నల్లగొండ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తన భర్త ఎస్ఐ జాల మహేందర్‌కు మహిళా కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం ఉందని, ఏమైనా అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని, తమ కారుణ్య మరణానికి అనుమతివ్వండి అంటూ అతడి భార్య జ్యోతి ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం ఆమె తన ఇద్దరు పిల్లలతో కలిసి నల్లగొండ జిల్లా కలెక్టరే ట్ వద్ద ఫ్లెక్సీతో నిరసన వ్యక్తం చేసింది. అనంతరం ఆమె కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లను కలిసి తన భర్త వివాహేతర సంబంధంపై ఫిర్యాదు చేసింది. జ్యోతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నల్లగొండ జిల్లా కేంద్రంలోని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జాల మహేందర్‌కు 2010లో నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన జ్యోతితో వివాహమైంది. వీరికి పాప, బాబు కవలలు జన్మించగా, నాలుగేళ్ల కిందట నుంచి మహేందర్ ఇంటికి రాకుండా భార్యాపిల్లలకు దూరంగా ఉంటూ పట్టించుకోవడం లేదని జ్యోతి తెలిపింది. భర్త మహేందర్ పేరు మీద ఉన్న ఆస్తులను సైతం మహిళ కానిస్టేబుల్‌కే రాసిచ్చాడని, ఇద్దరూ కలిసి తనను, తన పిల్లలను చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు తన చావుకు అనుమతి ఇవ్వాలని, తాను చనిపోయిన తర్వాత తన అవయవాలను ప్రభుత్వాసుపత్రికి దానం చేస్తానన్నారు. గతంలో పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, న్యాయం చేస్తారనే ఆశతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు. అధికారులు ఇప్పటికైనా తన బాధను అర్థం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ మహేందర్ రెండో భార్య వసంత

- వివాహం విషయం జ్యోతికి తెలుసు
- కావాలనే దుష్ప్రచారం చేస్తోంది
- మహేందర్ రెండో భార్య వసంత

టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మహేందర్ తనను రెండో వివాహం చేసుకున్న విషయం మొదటి భార్య జ్యోతికి తెలుసని, ఆమె వేధింపులను భరించే పరిస్థితిలో లేనని, తనను, తన పిల్లలను చావనివ్వండని మహేందర్ రెండో భార్య జాల వసంత ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం ఆమె తన ఇద్దరు పిల్లలతో కలిసి నల్లగొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. సమాజంలో బద్నాం చేసే విధంగా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. తన మొదటి భర్తతో విడాకుల అనంతరం ఎస్ఐ మహేందర్‌తో సాన్నిహిత్యంగా ఉండడంతో ఇద్దరం ఇష్టపడి 2014 ఏప్రిల్ 12న శ్రీశైలంలో ప్రేమవివాహం చేసుకున్నామన్నారు. ఈ విషయం కొద్ది రోజుల తర్వాత మొదటి భార్య జ్యోతికి తెలిసిందని, వారి కుటుంబసభ్యులు, పెద్దమనుష్యుల సమక్షంలో మాట్లాడుకుని తాను విధులు నిర్వహించే ప్రాంతంలో ఉంటే అభ్యంతరం లేదని చెప్పిందన్నారు. తనకు పాప పుట్టిన ఆరేళ్ల తర్వాత జ్యోతికి ఐవీఎఫ్ ద్వారా పిల్లలు పుట్టారని, ఆమెకు పిల్లలు పుట్టిన నాటి నుంచి తనను, తన పిల్లలను భర్త మహేందర్ నుంచి దూరం చేసే కుట్రలు చేస్తోందన్నారు. తాను అద్దెకు ఉండే ఓనర్లతో పాటు అధికారుల వద్ద దుష్ప్రచారం చేస్తోందన్నారు. తనను మానసికంగా చిత్రహింసలకు గురిచేశారన్నారు. పలుమార్లు రౌడీలు, ఆకతాయిలతో బెదిరింపులకు కూడా పాల్పడ్డారని, జ్యోతితో పాటు ఆమె సోదరి రేవతి, కుటుంబ సభ్యులు కులం పేరుతో దూషించారని ఆరోపించారు. తన పిల్లలకు అవసరమైతే డీఎన్ఏ పరీక్ష చేయించాలని, మహేందర్‌కు ఈ పిల్లలు పుట్టలేదంటే వెంటనే వెళ్లిపోతానని స్పష్టం చేశారు.

నేరాలు మిగిల్చిన ఏడాది



- సూర్యాపేట జిల్లాలో ఈ ఏడాది పెరిగిన నేరాలు
- జిల్లాలో 7,178 కేసులు నమోదు
- పెరిగిన రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, లైంగికదాడులు

సూర్యాపేటక్రైం, డిసెంబరు 30, (ఆంధ్రజ్యోతి):ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలో నేరాలు పెరిగాయి. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు చర్యలు చేపడుతున్నా నేరాలు మాత్రం తగ్గడం లేదు. జిల్లాలో ఈ ఏడాది అన్ని పోలీస్‌స్టేషన్లలో వివిధ రకాల కేసులు మొత్తం 7,178నమోదయ్యాయి. గతేడాది జిల్లావ్యాప్తంగా 12,436 ఫిర్యాదు రాగా, 7,244కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది మొత్తం 11,110 ఫిర్యాదుల్లో రాజీమార్గంలో పరిష్కారం చేసుకోగా మిగిలిన ఫిర్యాదులకు సంబంధించి మొత్తం 7,178 కేసులు నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా గతేడాది 22హత్యలు జరిగాయి. ఈ ఏడాది 20హత్యలు జరిగాయి. గత ఏడాది మహిళలపై 63లైంగికదాడులు జరగగా, ఈ ఏడాది 84లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. మహిళలు, యువతులు, బాలికలను కిడ్నాప్ కేసులు 28నమోదయ్యాయి. జిల్లాలో గతేడాది తీవ్రమైన నేరాలకు సంబంధించి 122కేసులు నమోదు కాగా ఈ ఏడాది 167కేసులు నమోదయ్యాయి.

ఆగని రోడ్డు ప్రమాదాలు

జిల్లాలో ఉన్న జాతీయ రహదారితో పాటు రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఎన్ని రకాలుగా చర్యలు చేపట్టినా ఆగడం లేదు. గతేడాది జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మొత్తం 573 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో 257 మంది మృత్యువాత పడ్డారు. 512 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది జిల్లాలో 609 రోడ్డు ప్రమాదాలు జరగగా అందులో 262 మంది మృతి చెందగా, 544 మంది గాయపడ్డారు. బైక్ ప్రమాదాల్లోనే ఎక్కువగా 151మంది మృతిచెందారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై..



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు జరిమానాలు విధించారు. జిల్లాలో గతేడాది ఈచలాన్లు మొత్తం రెండు లక్షల 60వేల 44 నమోదు చేయగా వాటి ద్వారా ప్రభుత్వానికి రూ. 7.79 కోట్లు సమకూరాయి. ఈ ఏడాది 2లక్షలకు పైగా చలాన్లు వేయగా వాటి ద్వారా ప్రభుత్వానికి రూ.7.52 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది ఈ చలాన్ నమోదు చేసే యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొన్ని నెలలు చలాన్లు వేయడం బంద్ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై గతేడాది 22,875 కేసులు నమోదు చేశారు. ప్రభుత్వానికి రూ. 1.66 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది 12,940 కేసులు నమోదు చేశారు. ప్రభుత్వానికి రూ.66.97లక్షల ఆదాయం సమకూరింది. గతేడాదిలో డయల్ 100కు 35,067 ఫిర్యాదులు రాగా, ఈ ఏడాది 34,950 ఫిర్యాదులు వచ్చాయి. గతేడాది డయల్-100 ఫిర్యాదులకు పోలీసులు సరాసరి ఐదు నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకోగా, ఈ ఏడాది ఆరు నిమిషాల్లో చేరుకుని పోలీసులు సేవలందించారు.

జిల్లా పోలీస్ శాఖను వదలని మరకలు

రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖపై గతంలో పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు వచ్చాయి. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే సుమారు 50మంది సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు స్వయంగా రాష్ట్ర పోలీస్ అధికారుల నుంచి జాబితా వెలువడింది. జిల్లాలోని పలువురు ఎస్‌ఐలు, సిబ్బందిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ వారిపై వేటు వేశారు. ఈ ఏడాది పలువురు ఎస్‌ఐలు వీఆర్‌కు అటాచ్ కాగా సిబ్బంది అవినీతి, ఇతర ఆరోపణల కారణంగా సస్పెండ్ కూడా అయ్యారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు



సైబర్ నేరాలకు ప్రజలు మోసపోకుండా పోలీసులు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గతేడాది జిల్లాలో 844 ఫిర్యాదు లు రాగా 231 కేసులు నమోదు చేశారు. సుమా రు రూ.5. 12 కోట్లు అపహరణకు గురికాగా. అం దులో రూ.9. 20లక్షలు రికవరీ చేశారు. ఈ ఏడా ది 1212 ఫిర్యాదులు రాగా 205కేసులు నమోదు చేశారు. రూ.7.83కోట్లు అపహరణకు గురికాగా, ఇప్పటివరకు రూ.39.04లక్షలు రికవరీ చేశారు.

నేరాల అడ్డుకట్టకు చర్యలు

జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు మార్లు ఎన్‌హెచ్ అధికారులు, జీఎంఆర్, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. కారణాలను తెలుసుకున్నారు. విధులు నిర్వహించే సిబ్బంది ఆత్మరక్షణతో శాంతి భద్రతలను పరిరక్షించే విధానంపై పోలీసులకు విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. గంజాయి, రేషన్ బియ్యం రవాణాపై నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా, విక్రయాలు జరగకుండా కొంతమేర నిరోధించగలిగారు.

షీటీమ్స్, భరోసా కేంద్రం ఆధ్వర్యంలో..



జిల్లాలో షీటీమ్స్ ఆధ్వర్యంలో ఈ ఏడాది 160 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, బాలికల వేధింపులకు సంబంధించి 310కేసులు నమోదు చేశారు. గతేడాది 72 కేసులు మాత్రమే నమోదయ్యాయి. భరోసా కేంద్రం ఆధ్వర్యంలో 132 మందికి అవగాహన కల్పించారు. 88 మంది బాధిత మహిళలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందింది. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి బాలకార్మికులను చైల్డ్‌హోంలకు పంపించారు. ఈఏడాది ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా మొత్తం 236మంది బాలురు, 43మంది బాలికలను పనుల నుంచి విముక్తి కల్పించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న 18మందిపై కేసులు నమోదు చేశారు.


అక్రమ వ్యాపారాలపై పోలీసుల కొరడా



అక్రమ వ్యాపారాలపై ఈ ఏడాది పోలీసులు కొరడా ఝులిపించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే విషయంలో గతేడాది 68 కేసులు నమోదు చేసి 78మందిని అరెస్టు చేసి వారి నుంచి 1088 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది 178 కేసులు నమోదు చేసి 289మందిని అరెస్ట్ చేసి వారి నుంచి 3,198 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన పసుపుల నర్సింహారావు, ఖమ్మం పట్టణానికి చెందిన జగదీష్‌పై పీడీ యాక్టు కేసులు నమోదు చేశారు. ఇసుక అక్రమంగా తరలించే విషయంలో గతేడాది 205 కేసులు నమోదు చేసి 285 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఏడాది 522 కేసులు నమోదు చేసి 655 మందిని అరెస్టు చేశారు. గంజాయిని సరఫరా చేసి విక్రయించే 135మందిపై కేసులు నమోదు చేసి 318కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

పెరిగిన దొంగతనాలు...

ఈ ఏడాది జిల్లాలో దొంగతనాలు పెరిగాయి. రాత్రి, పగలు తేడాలేకుండా దొంగలు చోరీలకు పాల్పడ్డారు. దొంగతనాలకు పాల్పడే సమయాల్లో ఇళ్లలోని ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో దొంగతనాల సంఘటనలు ఎక్కువగా జరిగాయి. జిల్లాలో గతేడాది మొత్తం 390 దొంగతనాలు జరిగాయి. చోరీల్లో మొత్తం నగదు, వెండి, బంగారు ఆభరణాల విలువ రూ.4.05 కోట్ల విలువైన సొత్తు అపహరణకు గురైంది. రూ. 2.15 కోట్ల సొత్తును పోలీసులు రికవరీ చేశారు. ఈ ఏడాది 536 దొంగతనాలు జరగగా అందులో రూ.4.92 కోట్ల విలువైన సొమ్ము చోరీకి గురైంది. రూ.2.18కోట్ల విలువైన సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	571.40
టీఎంసీలు	260.0858
ఎడమకాల్వకు నీటి విడుదల	8108
కుడికాల్వకు	8144
విద్యుత్ కేంద్రం ద్వారా	21,168
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	300 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	35,315 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	40,120 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	43.54 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	800 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	2000 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	642.80 అడుగులు
టీఎంసీలు	3.89
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	96.17 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	604 క్యూసెక్కులు

'స్వర్ణతాపడం వివరాలు వెల్లడించాలి'

యాదగిరిగుట్ట రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య విమానగోపురం స్వర్ణతాపడానికి ప్రస్తుతం సేకరించిన వివరాలు వెల్లడించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకయ్య, ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బంగారాన్ని స్వాహా చేయడానికి ఆలయ అధికారి చూస్తున్నారని తమకు అనుమానం వస్తోందని ఆరోపించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ 125కేజీల బంగారంతో విమానగోపురాన్ని స్వర్ణమయం చేయాలని సంకల్పించారన్నారు. ఇందుకోసం విరాళాలు సేకరించాలని 2022, ఫిబ్రవరి 11వ తేదీన కీలక ప్రకటన చేసి ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవరిస్తూ కేవలం 60 కేజీలకు కుదించడంతో పాటు దేవస్థానం హుండీ నుంచి బంగారం సేకరించడం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ 125 కేజీల బంగారంతో నిర్మించాలని భావిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 60కేజీలతోనే బంగారు తాపడం పనులు చేపడుతూ చేతులు దుపుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంజీయూ వాణిజ్య విభాగ అధిపతిగా సాబీనా హెరాల్డ్

నల్లగొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎంజీయూ వాణిజ్య విభాగం అధిపతిగా డాక్టర్ సాబీనా హెరాల్డ్ నియమిస్తూ రిజిస్ట్రార్ అల్వాల రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌గా అడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్‌గా సేవలందించారు. సాబీనా హెరాల్డ్ నియామకంపై ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి, రమేష్, సరిత, లక్ష్మి, సురేష్‌రెడ్డి, శ్వేత హర్షం వ్యక్తం చేశారు.

దేశ రైతుల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహనసింగ్‌దే

● నీటిపారుదల, శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశం మొత్తంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కే దక్కిందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. అసెంబ్లీలో సోమవారం ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశంలోనే లక్షలాది మంది గిరిజనులకు, ఆదివాసీలకు అటవీ భూములపై హక్కులు కల్పించారని కొనియారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జాతీయ సలహా కమిటీ చైర్‌పర్సన్‌గా సోనియాగాంధీని నియమించి ఆమె సలహాలు, సూచనలు స్వీకరించి దేశాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి కోట్లాది మంది భారతీయులకు పనికల్పించారన్నారు. మాజీ ప్రధాని పీవీ. నర్సింహారావు హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని గుర్తుచేశారు. సివిల్ న్యూక్లియర్ ప్రవేశపెట్టాలని సూచించినప్పుడు దేశాభివృద్ధికి పూర్తి సహకారం అందించాలన్నారు. మన్మోహన్‌సింగ్ ఒక గొప్ప ఆర్థికవేత్త, నిజాయితీపరుడని, సామాన్య జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అన్నారు. ప్రధాన మంత్రి పదవికి వన్నె తెచ్చాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలకంగా వ్యవహరించి బిల్లు ఆమోదం తెలపడంతో ప్రముఖపాత్ర పోషించారన్నారు. మన్మోహన్‌సింగ్ మృతి దేశప్రజలకు తీరనిలోటని మంత్రి అన్నారు.

ఆర్ఎంఐసీలో నార్కెట్‌పల్లి విద్యార్థికి సీటు



నార్కెట్‌పల్లి, డిసెంబరు30 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం గుమ్మళ్లబావికి చెందిన రేనాల ఫణిధర్‌రెడ్డి ప్రతిష్టాత్మక రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కళాశాల (ఆర్ఎంఐసీ)లో తెలంగాణ రాష్ట్రం నుంచి సీటు సాధించాడు. 277మార్కులతో జాతీయ స్థాయిలో 46వ ర్యాంకు పొందాడు. 8వ తరగతి నుంచి ఇంటర్‌వరకు ఉన్న ఈ కాలేజీలో మొత్తం 41సీట్లు ఉన్నాయి. జూన్‌లో ఎంపిక పరీక్ష నిర్వహించగా రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి మొత్తం 100మంది విద్యార్థులు పరీక్ష రాశారు. వీరిలో 277అత్యధిక మార్కులతో ఫణీధర్‌రెడ్డి ఒక్కడే ఆర్ఎంఐసీలో సీటు పొందేందుకు అర్హత సాధించాడు.ఫణీధర్‌రెడ్డి ప్రస్తుతం పటాన్‌చెరులో రోసోనెన్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఫణీధర్‌రెడ్డి తల్లిదండ్రులు కరునాకర్‌రెడ్డి-స్రవంతి లది రైతు కుటుంబం.

వేగంగా విమాన రాజగోపురం పనులు

● కొత్త ఏడాది జనవరి 10న ముక్కోటి వేడుకలకు సిద్ధం ● భక్తులకు వసతుల కల్పనకు ఏర్పాట్లు : ఈవో భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ దివ్య విమాన రాజగోపురం స్వర్ణ తాపడం పనులు వేగంగా సాగుతున్నాయని ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తితో కలిసి అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11,150 చదరపు అడుగుల విస్తీర్ణంలో పనులు సాగుతున్నాయని, ఇప్పటికి 3,800 చదరపు అడుగుల పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా ఐదు వేల అడుగుల బంగారు తొడుగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో ధ్వజస్తంభం, ముఖద్వారానికి తాపడం పనులు చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్ సంస్థకు అప్పగించినట్లు వివరించారు. 50ఏళ్ల పాటు మన్నికగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని, నాణ్యతలో లోపం లేకుండా పారదర్శకంగా పనులు సాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముందుగానే విమాన గోపురానికి సంప్రోక్షణ చేస్తామన్నారు. 2025 జనవరి 20వ తేదీ వరకు దాతలు విరాళాలు అందజేసే గడువు ఉందని తెలిపారు. బంగారు తాపడానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు అందజేయాలని కోరారు. గోపురం స్వర్ణమయం అయ్యేందుకు 65నుంచి 66కిలోల బంగారు అవసరం ఉంద న్నారు. ఇప్పటి వరకు భక్తుల ద్వారా రూ.21.38కోట్ల నగదు, 10కిలోల బంగారం సమకూరినట్లు వెల్లడించారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట దేవస్థానాన్ని పూర్తి ఆన్‌లైన్ చేయాలనే యోచిస్తున్నట్లు తెలిపారు. భక్తుల జన్మదినం సందర్భంగా సంకల్పం చేసి 1,200మంది భక్తులకు అన్న ప్రసాదం అందజేసే దాతలు పేర్లు ఫ్లెక్సీల్లో ప్రదర్శిస్తామన్నారు. పాత ఆచారాలను పునరుద్ధరించి భక్తుల మనోభావాలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాశస్త్యం పెంచేలా సాంస్కృతిక కార్యకలాపాల ద్వారా నృత్య, సంగీత విభావరీలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు సేద తీరేందుకు షెడ్డు ఏర్పాటు చేశామన్నారు. ప్రసాద టికెట్, ప్రసాదాలు వేర్వేరుగా ఇచ్చేందుకు కొత్తగా ప్రవేశపెట్టిన విధానాల ద్వారా రెండు నెలల్లోనే రూ.1.20కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. 2024సంవత్సరంలో 1.17కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న అన్నదాన భవనం జనవరి 15న అందుబాటులోకి వస్తుందన్నారు. 2025 నూతన సంవత్సరం రోజున భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకునేందుకు రానున్న అంచనాలతో అన్ని ఏర్పాటు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. జనవరి 10న ముక్కోటి ఏకాదశి వేడుకలు 5.15గంటలకు స్వామివారి ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఆ రోజు బ్రేక్ దర్శనం రద్దు చేయగా ప్రత్యేక, ధర్మదర్శనాల ద్వారా స్వామివారి దర్శంచుకునేందుకు సిద్ధం చేశామన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

హరిహరులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామివారి కొండపైన సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామి అమ్మవారికి శ్రీవైష్ణవ పాంచ రాత్రగమరీతిలో, పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారికి శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవాతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకస్వాములు మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసి దళాలతో అర్చించారు. సాయంత్రం వేల అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటికమూర్తును అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. ఆలయ ఖజానాకు రూ. 22,75,735ల ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారి దివ్యవిమాన గోపురానికి స్వర్ణతాపడం కోసం రాఘవచార్యులు లక్ష్మీదేవి దంపతులు, కొడుమగుళ్ల దామోదర చార్య రూ.2,54,348 డీడీని ఈవోకు అందజేశారు.

నీలగిరిలో కదంతొక్కిన కామ్రేడ్లు



బహిరంగసభలో అభివాదం చేస్తున్న సీపీఐ నాయకులు



సీనియర్ నాయకులను సన్మానిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

నల్లగొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతిప్రతినిధి): సీపీఐ శతవార్షికోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లాకేంద్రంలో సోమవారం నిర్వహించిన బహిరంగసభకు కామ్రేడ్లు కదం తొక్కారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్రచొక్కాలు ధరించి ర్యాలీలుగా వచ్చారు. మధ్యాహ్నానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాహనాల్లో ద్వారా పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ సభకు తరలిరావడంతో ఎన్‌జీకాలేజీ మైదానం సందడి కొనసాగింది. కళాబృందాలు మధ్యాహ్నం నుంచే సభావేదికపై కళాజాతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. సుదీర్ఘకాలం తర్వాత జాతీయ, రాష్ట్రస్థాయి నాయకత్వం హాజరైన సభ విజయవంతమైంది.

సాయుధపోరాట యోధులకు సన్మానం

తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, ఇప్పటికీ స్ఫూర్తివంతంగా ఉన్న సీనియర్ నేతలు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, దొడ్డా నారాయణరావు, బత్తిని యాదగిరికి సభావేదికపై సన్మానాలు నిర్వహించారు. పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి డీ.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వీరికి శాలువాలు కప్పి, మెమోంటోలు అందజేశారు..





నల్లగొండ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు, నృత్యాలు చేస్తున్న కళాకారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి

సోషలిస్టు దేశమే లక్ష్యంగా బలపడాలి

(5వ పేజీ తరువాయి)

సాయుధ పోరాటానికి ఊపిరిలూదిన నల్లగొండ జిల్లాలోనే సీపీఐ శత వార్షికోత్సవ ప్రారంభ సభ నిర్వహిస్తున్నందుకు సంతోషపడుతున్నామని పేర్కొన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తికోసం చేపట్టిన నాటి సాయుధ పోరాటంలో 4,500 మంది అశువులు బాసితే, అందులో 3వేల మంది వరకు నల్లగొండ బిడ్డలేనని, వారందరికీ నివాళులు అర్పిస్తున్నానన్నారు. సాయుధపోరాటంలో వీరోచితంగా పోరాడిన దొడ్డికొమరయ్య, చాకలి అయిలమ్మ, షేక్‌బందగీ ఈ జిల్లా వారేనని పేర్కొన్నారు. సీపీఐ, ఆర్‌ఎస్‌ఎస్ ఒకే సంవత్సరంలో ఆవిర్భవించినా తమ పార్టీ నాడు స్వాతంత్రం కోసం, ఆతర్వాత దేశంలో పీడితవర్గాల కోసం, చట్టాల అమలు కోసం, ప్రజల కోసం పోరాడిందని, సమానత్వం కోసం ఉద్యమించామని, కానీ ఆర్‌ఎస్‌ఎస్ ఇలాంటి పోరాటాలేవీ చేయలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశంలో మతాల పరంగా విచ్చినపరుస్తోందని, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందని దుయ్యబట్టారు. వందేళ్ల సందర్భంగా కమ్యూనిస్టు పార్టీని వాడవాడలా పునర్నిర్మించడానికి కార్యకర్తలంతా సన్నద్ధులవ్వాలని, పల్లెపల్లెకు, వాడవాడకు వెళ్లి పార్టీ భావాజాలమున్నవారిని కలుపుకొని శాఖల నిర్మాణాలు చేయాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రజల ఈతి బాధలపైనా చైతన్యపరచడమే కాకుండా పోరాటాలు నిర్మించాలని ఈ ఏడాదంతా కష్టపడి పార్టీని బలపరచుదామని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మతతత్వశక్తులను నిరోధించడంలో కమ్యూనిస్టు పార్టీ క్రియాశీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో సాయుధపోరాటం మొదలు సాగునీటి వనరులకోసం, ఫ్లోరైడ్ సమస్యపైనా, కార్మిక, కర్షకుల సమస్యలపైనా సీపీఐ నిర్మాణాత్మక పోరు సల్పిందని వివరించారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, మాజీ ఎమ్మెల్యేలు చాడా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు, బెజవాడ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నరసింహారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్

● జనవరిలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహణ

మిర్యాలగూడ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): 'రూరల్ క్రికెట్.. గ్లోబల్ వికెట్' అనే నినాదంతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జనవరిలో తెలంగాణ గోల్డ్ కప్-2025 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ కో-ఆర్డినేటర్ కావలి వెంకన్న తెలిపారు. పట్టణంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సహా 33జిల్లాల్లో తెలంగాణ గోల్డ్‌కప్ పేరుతో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేత జట్టుకు రూ.50వేల నగదు, ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ.25వేల నగదు, ట్రోఫీ అందజేయ నున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని క్లియో స్పోర్ట్స్ ఎరీనాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 9573377729, 9989168171, 7989338567, 9666399982 నెంబర్లలో సంప్ర దించాలని కోరారు. సమావేశంలో నిర్వహకులు పోతుల నరేందర్, తీపిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు, గౌరు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి



నల్లగొండలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండరూరల్, చిట్యాల, కేతేపల్లి, మర్రిగూడ, నకిరేకల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో అంబేడ్కర్‌ని అవమానించిన అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని విమర్శించారు. హోంమంత్రిని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్‌వాదులు దళిత, మైనార్టీలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన పదవిలో ఉంటూ రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తూ మాట్లాడిన అమిత్‌షాకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. ఆయన్ను ప్రధాని తక్షణమే పదవి నుంచి తొలగించాలన్నారు. అనంతరం అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో నలపరాజు సైదులు, కోట్ల ఆశోక్‌రెడ్డి, కత్తుల యాదయ్య, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో పామునగుల్ల అచ్చాలు, జిట్ట సరోజ, బొబ్బి ల సుధాకర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, మెట్టు నర్సింహ పాల్గొన్నారు.

● కేతేపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు ఆధ్వర్యంలో అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేశారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన పదవిలో ఉంటూ రాజ్యాంగ నిర్మాతను అవమానిస్తూ మాట్లాడిన అమిత్‌షాకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి లూర్దుమారయ్య, నాయకులు ఎస్.సత్తయ్య, వంగూరి వెంకన్న, ఎ.నాగయ్య, మల్లయ్య, సైదులు, రమేష్, బాలయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

● మర్రిగూడలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. సమావేశంలో నీలకంఠ రాములు, కొట్టం యాదయ్య, దామెర లక్ష్మి, సలోజు రామాలింగాచారి, అంజయ్యలు పలువురు పాల్గొన్నారు.

● నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, చెన్నబోయిన నాగమణి, అంజయ్య, వంటెపాక కృష్ణ గింజల లక్ష్మి, పరమేష్, వెంకటరంగారెడ్డి, శశికళ, స్వరూప, యల్లయ్య, సుధీర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


కేతేపల్లిలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట కేంద్ర మంత్రి అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

నల్లగొండ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీని స్వాతంత్ర్య సమరయోధులు దాడి భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన అసోసియేషన్ సమాశంలో డైరీని ఆవిష్కరించగా సంఘం అధ్యక్షుడు దాడి భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. 398 వేతనంతో పని చేసిన స్పెషల్ టీచర్లకు ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వీ నర్సింగరావు మాట్లాడుతూ పెన్షనర్లకు డీఏలు, ఈ ఏడాది ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు ఎంవీ గోనారెడ్డి, భాస్కర్, కాశయ్య, పండరి, యాదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ కోసం అధికారుల సర్వే


ఇసుక రీచ్ ఏర్పాటుకు సర్వే చేస్తున్న అధికారులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు వద్ద మూసీ వాగులో ఇసుక రీచ్ ఏర్పాటుకు అధికారుల బృందం సోమవారం క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించారు. స్థానికులకు ఉపాధి కల్పన, అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టడం, గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూర్చుకునే వనరుగా మూసీ వాగులో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ మాజీ ఎంపీటీసీ కొంపల్లి సైదులు, కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఇటీవల వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు భూగర్భజల శాఖ అధికారి రజని, ఏజీ మైన్స్ ఆర్.బాలు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ తరుణ్, ఏఆర్ఐ భవాని, సర్వేయర్ శ్రీనివాస్, ఐబీ ఏఈ అంజనేయులు బృందం సర్వే నిర్వహించింది. మూసీ వాగులో అమ్మనబోలు గ్రామం నుంచి ఏడుమోటలబావి గ్రామం వరకు ఇసుక సేకరణకు 8 ఎకరాలను ప్రాథమికంగా గుర్తించారు. రీచ్‌గా గుర్తించిన చోట ఇసుక లభ్యతకు గల అవకాశాలను వివరిస్తూ సర్వే బృందం కలెక్టర్‌కు నివేదిక అందించనుంది. అధికారుల బృందం వెంట మాజీ ఎంపీటీసీ కొంపల్లి సైదులు, గ్రామస్థులు ఉన్నారు.

యాత్ర చరిత్రలు మన సంస్కృతికి నిదర్శనం

నల్లగొండ కల్చరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): యాత్ర చరిత్రలు మానవ జాతి సంస్కృతికి నిదర్శనమని ప్రముఖ సాహితీవేత్త మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఎన్‌జీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో సోమవారం అడవిలో అన్వేషణ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విజ్ఞాన, విహారయాత్రకు వెళ్లిన అనుభవాలను ఒక పుస్తకంగా తీసుకురావడంపై చరిత్రను నమోదు చేసినట్లు అవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ విజ్ఞానయాత్ర అనుభవాలను విద్యార్థులు చక్కగా పుస్తకరూపంలో తీసుకరావడం అభినందనీయమన్నారు. సాహితీవేత్త కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ పుస్తకాల్లో చదివిన విజ్ఞానం కంటే క్షేత్ర పర్యటనల ద్వారా నేర్చుకున్న జ్ఞానం స్థిరస్థాయిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలుగుశాఖ అధ్యక్షుడు వెల్దండి శ్రీధర్, సైదులు, గోవర్ధనగిరి, జానయ్య, ప్రభాకర్, శ్రవణ్ కుమార్, అంజయ్య, లింగస్వామి, ఏడుకొండల్ పాల్గొన్నారు.

ఎటూ తేలని కొబ్బరికాయల టెండర్ వేలం


టెండర్ వేలం నిర్వహిస్తున్న అధికారులు

కనగల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలం దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఏడాది కాలానికి కొబ్బరికాయలు విక్రయించే హక్కులను వేలాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. సోమవారం నల్లగొండలోని జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ కార్యాలయంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. తిరుమలగిరి మండలానికి చెందిన ఎం.సోమయ్య రూ. 65.40లక్షలకు వేలం పాడారు. అయితే గతేడాదితో పోల్చితే వేలంపాట మొత్తం తక్కువ రావటంతో అధికారులు ఎటూ తేల్చకుండా తాత్కాలికంగా వాయిదా వేశారు. ఉన్నతాధికారులకు నివేదికను అందజేసి వారిచ్చే సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో జయరామయ్య, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుమతి తెలిపారు. కొబ్బరికాయలకు సరైన వేలం రాకపోవటంతో గత 6 పర్యాయాలుగా టెండర్‌ను వాయిదా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ దేప కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, చెనగోని నగేష్ సీనియర్ అసిస్టెంట్లు జినుకుంట్ల చంద్రయ్య, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్లు ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు, ఆలయ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

సోమేశ్వర శివజ్ఞాన పీఠంలో ప్రత్యేక పూజలు

నార్కెట్‌పల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): అమావాస్య తిథిని పురస్కరించుకొని చెర్వుగట్టులో సోమేశ్వర శివ జ్ఞాన పీఠంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు మహా మంగళ హారతి ఇచ్చిన అనంతరం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో అర్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, దౌలతాబాద్ వాసుదేవశర్మ, రాజేందర్‌శర్మ, భక్తులు జయరావు, రామకృష్ణ, బాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

కట్టంగూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ, దాతల సహకారంతో గ్రంథాలయాన్ని ఆ క్లబ్ అధ్యక్షుడు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను అందజేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈవో అంబటి అంజయ్య, మాజీ ఎంఈవో మోహన్‌రెడ్డి, అలుగుబెల్లి పాపిరెడ్డి, ప్రదీప్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి


మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నల్లగొండ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షలో దీర్ఘకాలి కంగా పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెం కట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పర్యటన అనంతరం కలెక్టరేట్‌కు వచ్చిన సందర్భంగా మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశా రు. ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలపై ఆలోచించి ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తాము దీర్ఘకాలికంగా సమగ్ర శిక్షలో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, తమకు వేతనాలు పెంచడంతో పాటు రెగ్యులరైజ్ చేయాలని, బీ మా, ఇతర బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈ మేరకు మంత్రి ఉ ద్యోగుల సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు నాగార్జున

నల్లగొండరూరల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో సోమవారం నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందని అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డులు లేక ప్రజలు అనే ఇబ్బందులు పడ్డారని అన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. కొన్ని గ్రామాల్లో లింకు రోడ్డు లేక పక్కనే ఉన్న ఎక్కువ కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సీపీఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

నల్లగొండరూరల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ సమగ్ర శిక్షలో భాగంగా టైప్ ఫోర్ కేజీబీ మోడల్స్ స్కూల్ తదితర విభాగాల్లో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు. వారికి కనీసం అపాయింట్‌మెంట్ ఆర్డర్ కూడా లేకుండా పదేళ్ల నుంచి 24 గంటల డ్యూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాసాల శ్రీను, యూనియన్ నాయకులు కె జానకమ్మ, శ్వేత, రాణి నాగలక్ష్మి విజయ ప్రమీల నాగమణి సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి


ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

మర్రిగూడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వెంటనే సర్వే పూర్తి చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య అన్నారు. మండలంలోని తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి, మర్రిగూడ, శివన్నగూడలో అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి కోసం చేసుకున్న దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఇంటింటి సర్వేను పూర్తి చేసి నివేదికను అందించాలని అన్నారు. వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ తారక్ రామన్ పలువురు ఉన్నారు.

'జీవో 102తో రజకులకు మేలు'

శాలిగౌరారం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో ధోబీకి సంబంధించిన కాంట్రాక్టులన్నీ రజకులకే కేటాయించాలని ప్రభుత్వం జీవో 102ను ఇవ్వడం హర్షించదగ్గ తగిన విషయమని తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాందారి అంజయ్య అన్నారు. శాలిగౌరారంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రజకుల బతుకులు అధ్వానంగా ఉన్నాయని, రజకుల జీవనోపాధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. 102జీవో విధానాలను ప్రభుత్వం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో రజకులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ధర్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

విచారణ నిర్వహించాలి

మర్రిగూడ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వెలుగు కార్యాలయానికి సంబంధించిన సీసీ చేస్తున్న అక్రమాలపై విచారణ నిర్వహించాలని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజావాణిలో నవీన్ ఫిర్యాదు చేశారు. సీసీ ఖుదాభక్ష్‌పల్లి గ్రామంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. పొదుపు మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా ఇప్పించుటలో మహిళా సంఘాల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తానని మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఖుదాభక్ష్‌పల్లి గ్రామానికి చెందిన మాతంగి నవీన్ ఫిర్యాదు చేశారు. అక్రమాలపై విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు


డి.సైదులు

శాలిగౌరారం, కనగల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.సైదులు తెలిపారు. సోమవారం స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో పోలీస్‌శాఖ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తే న్యూసెన్స్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సైదులు హెచ్చరించారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుపడితే కేసులు నమోదు చేస్తాం


విష్ణుమూర్తి

డిసెంబరు 31వ తేదీన నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ విష్ణుమూర్తి కోరారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

నకిరేకల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని చందుపట్ల గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు, విజయలక్ష్మి, కొప్పు సత్తయ్య, మామిళ్ల కృష్ణమూర్తి, నాగమణి, సంప్రద, అంజమ్మ, కల్యాణి, పూజారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యమం కేసులు ఎత్తివేయాలి


కోర్టుకు హాజరైన ప్రజా సంఘాల నాయకులు

నల్లగొండరూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ పరిరక్షణ కోసం జరిగిన పోరాటంలో అప్పటి ప్రభుత్వం ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యమ కేసులపై కోర్టుకు సోమవారం హాజరైన సందర్భంగా వారు మాట్లాడారు. 2019లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని చేసిన పోరాటంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు మోపిందన్నారు. ఆ కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అనిల్‌కుమార్, కొండేటి మురళి, నవీన్ కుమార్, బొంత రమేష్ ఉన్నారు.

రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్

శాలిగౌరారం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఏడాది పాలన పూర్తయినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. సోమవారం శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరికీ రుణమాఫీ కాలేదని ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని, సబ్సిడీపై విత్తనాలు, క్రిమి సంహారక మందుల ఊసే లేదన్నారు. రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనాథలను ఆదుకోవాలి


మథర్ థెరిస్సా హోంలో జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న బిషప్ ధమన్‌కుమార్

నల్లగొండ కల్చరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పేదలను, అనాథలను ఆదుకునే ప్రేమ ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని నల్లగొండ డైసెస్ బిషప్ దమన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని మథర్‌థెరిస్సా హోం అనాథల ఆశ్రమంలో జరిగిన తిరు కుటుంబ పండుగలు పురస్కరించుకొని ఆయన పాల్గొని మాట్లాడారు. పేదవారికి సహాయ సహకారాలు అందిస్తే దేవుడు చల్లగా చూస్తాడని అన్నారు. అనంతరం అనాథలకు అన్నదానం చేసి దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో రామగిరి విచారణ గురు ఫాదర్ చిన్నపురెడ్డి, ఫాదర్ హర్షారెడ్డి, కార్తీక్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పసల శౌరయ్య, ప్రసాద్, సుపీరియల్, సిస్టర్ రమ్య, గ్యాబెల్, ఎలెన్‌మేరీ, మాతంగి రవి, అండకౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

కట్టంగూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి శ్వేతకు ఆశావర్కర్లతో కలిసి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. హైదరాబాద్‌లో చేపట్టే ఆశావర్కర్ల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. 19 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు వెట్టిచాకిరీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆశా వర్కర్లకు రూ.18వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బహిరంగ సభకు ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశాల సంఘం జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, మండల కార్యదర్శి భూపతి రేణుక, చెరుకు జానకి, ధనలక్ష్మి, శ్రీదేవి, సునీత, రజిత పాల్గొన్నారు.


సమస్యల పరిష్కారానికి కృషి


పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్

నకిరేకల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వార్డులో నెల కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వార్డు పరిధిలోని సీఎస్ఐ చర్చి దారిలో చేపట్టిన కల్వర్టు ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో గూనలు వేయించి మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు.

'కన్నీళ్లు నవ్వాయి' కథనానికి ద్వితీయ బహుమతి

చిట్యాలరూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీల్లో చిట్యాల మండలం వట్టిమర్తి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు పెరుమాళ్ల ఆనంద్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించారు. 2022లో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కథల పోటీని నిర్వహించగా వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్ ఆంగ్ల ఉపాధ్యాయుడు పెరుమాళ్ల ఆనంద్ పాల్గొని రాసిన 'కన్నీళ్ళు నవ్వాయి' అనే కథను పరిశీలించి, ఆయన ప్రతిభను కనబరిచినందున ద్వితీయ బహుమతిని ప్రకటించారు. ఈనెల 30వ తేదీన నల్లగొండలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలో ఆనంద్‌కు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి బహుమతిని అందజేసి అభినందించారు. రూ.4వేల నగదు బహుమతి అందజేశారు. కథల పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన ఆనంద్‌ను సంఘం రాష్ట్ర నాయకులు జంగయ్య, చావ రవి, మాణిక్‌రెడ్డి, తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, పగిడిపాటి నర్సింహ, డాక్టర్ కృష్ణకౌండిన్య, సృజన సాహితి ప్రధానకార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య ఉపాధ్యాయుడు పందిరి రమేష్ అభినందించారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	210	230
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.4



ఏడాదంతా సంక్షేమ సందడి

- రుణమాఫీ పథకం కింద రూ.1,750 కోట్ల లబ్ధి
- 6.67 కోట్ల మహాలక్ష్మి ప్రయాణాలు
- ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లకు ఎదురుచూపులు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికల మ్యానిఫెస్టోపైనే ఏడాదంతా ప్రజల్లో ఆసక్తి కొనసాగింది. ఆరు గ్యారెంటీల అమలుకు తొలుత 'ప్రజాపాలన' కార్యక్రమంలో అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. జనవరి నుంచి మార్చి వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కొనసాగగా, ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో పార్లమెంటు ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రావడంతో ఈ ప్రక్రియకు బ్రేక్‌పడింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)

అప్పటివరకు కేవలం మహాలక్ష్మి పథకం మాత్రమే అమలైంది. స్వల్పంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, గృహజ్యోతి పథకం అమలైంది. పెండింగ్‌లో ఉన్న గత ఏడాది వానాకాలపు రైతుబంధు పెట్టుబడి సాయాన్ని అందజేశారు. మొత్తంగా ఏడాదంతా ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్ల అమలుకోసం ప్రజలు ఎదురుచూశారు. వీటి ల్లో అమలైన వాటితో సందడి వాతావరణం కొనసాగితే, అమ లు కాని వాటికోసం ప్రజల్లో ఎదురుచూస్తున్నారు.

5.75లక్షల కుటుంబాలకు గృహజ్యోతి వర్తింపు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ కింద జీరో బిల్లులు ఇస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 2,32,215 విద్యుత్ కనెక్షన్లు, యాదాద్రి జిల్లాలో 1,56,234 కనెక్షన్లు, సూర్యాపేట జిల్లాలో 1,87,342 కనెక్షన్లకు ఈ పథకం వర్తిస్తోంది. మొత్తం ఉమ్మడి జిల్లాలో ఈ పథకం కింద 5,75,791 మంది లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందుతోంది.

రూ.500కే సిలిండర్‌తో 5.96లక్షల కుటుంబాలకు లబ్ధి

ఉమ్మడి జిల్లాలో రూ.500కే సిలిండర్ పథకం కింద 5,96,702కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ పథకం కింద బీపీఎల్ పరిధిలోకి వచ్చే మహిళలను గుర్తించారు. నల్లగొండ జిల్లాలో 2,34,294 మంది, సూర్యాపేట జిల్లాలో 1,87,196, యాదాద్రి జిల్లాలో 1,75,212 మందికి గ్యాస్ సిలిండర్ మంజూరవుతోంది.

'మహాలక్ష్మి' ప్రయాణాలు 6.67కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీల్లో కీలకమైన మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ కింద ఇప్పటివరకు 6.67లక్షల మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. వీరందరికీ జీరో టిక్కెట్లు...

- మిగతా 4వ పేజీలో...

రూ.1,750 కోట్ల రుణమాఫీ



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రూ.2లక్షల రైతు రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో విడతల వారీగా ఈ పథకాన్ని అమలు చేశారు. ఇప్పటివర కు మొత్తం 4,75,600 మంది రైతులకు రూ.1,750.65కోట్ల రుణమాఫీ పూర్తయింది. అయితే ఇంకా సుమారు 20వేల మంది వరకు రైతులకు అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాలు, ఆధార్ సీడింగ్ లేకపోవడం, ఉమ్మడి కుటుంబం కలిగి ఉండడం, జాయింట్ అకౌంట్ల వంటి తదితర కారణాలతో రుణ మాఫీ అందని రైతులు ఆందోళనలో ఉన్నారు.



సోషలిస్టు దేశమే లక్ష్యంగా బలపడాలి

- పల్లెపల్లెకు పార్టీని విస్తరించాలి
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా
- నల్లగొండ గడ్డకు లాల్‌సలామ్ : సురవరం సుధాకర్‌రెడ్డి
- అట్టహాసంగా సీపీఐ శతవార్షిక బహిరంగసభ

దేశాన్ని ఫాసిస్టు శక్తుల నుంచి కాపాడి, సోషలిస్టు దేశంగా కొనసాగించడమే లక్ష్యంగా సీపీఐ బలపడాల్సిన తరుణం ఆసన్నమైందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ.రాజా పిలుపునిచ్చారు. సీపీఐ శతవార్షికోత్సవ సందర్భంగా సోమవారం నల్లగొండలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి బహిరంగసభలో ఆయన మాట్లాడారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయినా, రాజ్యాంగంలో అంబేడ్కర్ సూచించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం ఏర్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికీ దళితులు, ఆదివాసీలపై దాడులు, అఘాయిత్యాలు జరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం రూపొందించిన మహనీయుడు అంబేడ్కర్‌నే అవమానిస్తూ కేంద్ర హోం మంత్రి మాట్లాడారని, ఆయన క్షమాపణలు చెప్పకపోతే రోడ్లపైన తిరగలేరని హెచ్చరించారు. సీపీఐ వందో వార్షికోత్సవం సందర్భంగా పార్టీ బలపడాల్సిన అవసరముందని, ప్రతీ పల్లెకు, ప్రతీ పట్టణానికి, నగరంలో మూలమూలలకు పార్టీ కార్యకర్తలు వెళ్లాలని, ప్రజా సమస్యలపై, ఇబ్బందులపై పోరాటాలు చేయాలని, పార్టీని విస్తృతపరచాలని సూచించారు. దేశం పలు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఈ సందర్భంలో కమ్యూనిస్టులు బలపడడం అవసరమని పేర్కొన్నారు.

మహనీయుల గడ్డ నుంచి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్‌రెడ్డి

రావినారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ధర్మభిక్షం, బీఎన్‌రెడ్డి వంటి మహనీయులు ప్రాతినిధ్యం వహించిన గడ్డ నుంచి తనను పార్లమెంటుకు రెండుసార్లు ఎన్నుకున్న నల్లగొండ ప్రజలకు కృతజ్ఞతలని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఫాసిజం, క్రోనీ క్యాపిటలిజం బలపడ్డ ఈ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు అవసరమని, పార్టీని మూలమూలలకు తీసుకెళ్లి ప్రజల కోసం పోరాడాలని, ప్రజల్ని చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక నిజాం రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని, వెట్టిచాకిరీ రద్దు చేయాలని, భూస్వామ్యవ్యవస్థ రద్దు చేయాలని సీపీఐ పోరాడిందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించి దేశానికి స్ఫూర్తిగా నిలిచిన గడ్డ నల్లగొండ అని కొనియాడారు. ఆ స్ఫూర్తితోనే తన ఆరోగ్యం సహకరించకపోయినా, ఈ సభకు వచ్చానని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, తెలంగాణ...

- మిగతా 5వ పేజీలో...



బహిరంగ సభకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

విద్యలో మతతత్వ విధానాలను విడనాడాలి

- టీఎస్‌యూటీఎఫ్ ముగింపు సమావేశాల్లో నేతలు
- పలు తీర్మానాలకు ఆమోదం

నల్లగొండ, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యలో మతతత్వ విధానాలను విడనాడి శాస్త్రీయ బోధన విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని సోమవారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ ముగింపు సమావేశాల్లో పలువురు నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక ముగింపు సందర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. 317జీవో బాధితులకు న్యాయం చేయాలని, ఖాళీగా ఉన్న జీహెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. జేఎల్ పదోన్నతులకు 40శాతం కోటాను పునరుద్ధరించి ప్రక్రియ చేపట్టాలని, 223 జీవోను రద్దు చేయాలన్నారు. అన్ని అప్‌గ్రేడ్ పాఠశాలలకు అవసరమైన పోస్టులు మంజూ రు చేయాలని డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మం జూరు చేయాలని, డీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు పీఎస్ హెచ్‌ఎం అర్హత కల్పించాలన్నారు. రూ.398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ అమలు చేయాలని, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కాంట్రాక్ట్ విధానం అమలు చేయాలన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు పనిభారాన్ని బట్టి అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ప్రతీ నెల సకాలంలో బిల్లులు చెల్లించడానికి గ్రీన్‌ఛానల్ విధానాన్ని పాటించాలన్నారు. గురుకుల పాఠశాలలో మెనూ, అకాడమిక్ తదుపరి విషయాల్లో ఏకీకృత విధానం కోసం కామన్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్.రాములు, లక్ష్మారెడ్డి, మాణిక్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సోమశేఖర్, వెంకట్, సత్యానంద్, నాగమణి, జ్ఞానమందిరి, బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, ఎడ్ల సైదులు, నలప రాజు వెంకన్న, ఎర్రనాగుల సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.



నల్లగొండలో మహాసభల ముగింపు అనంతరం క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న నాయకులు

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా చావ రవి



టీఎస్ యూటీఎఫ్ 2024-26 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడిగా చావ రవి, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకట్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా కె.జంగయ్య, సీహెచ్.దుర్గభవాని, కోశాధికారిగా లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా సీహెచ్.రాములు, సోమశేఖర్, ఎం.రాజశేఖర్‌రెడ్డి, వి.శాంతకుమారి, జి.నమ్మారావు, జి.సత్యానంద్, జి.నాగమణి, బి.రాజు, కె.రంజిత్‌కుమార్, ఎస్.రవిప్రసాద్ గౌడ్, ఎస్.మల్లారెడ్డి, కె.రవికుమార్, జీ.శ్రీధర్, సింహాచలం, జ్ఞానమంజరి, ఎన్.వెంకటప్ప ఎన్నికయ్యారు.

ఆపరేషన్ చబూత్రలో 103 మంది అదుపులోకి

- 90 బైక్‌లు, ఆరు కార్లు, రెండు ఆటోలు, 58 సెల్ ఫోన్లు స్వాధీనం
- 73 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు
- డీఎస్పీ కొలను శివరాంరెడ్డి



పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అకారణంగా రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి హెచ్చరించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి నల్లగొండ పట్టణంలో వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బందితో కలిసి ఆపరేషన్ (చబూత్ర) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుగులపై కూర్చుని బాతకానీలు కొట్టడంతో పాటు రోడ్లపై ఇష్టానుసారంగా బైక్‌లపై తిరుగుతూ కాలనీ వాసులకు ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. నల్లగొండ పట్టణాన్ని జల్లెడ పట్టామని, యాంటినార్కోటిక్స్ స్నిప్పర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించామన్నారు.

రోడ్లపై అవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 103 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. అలాగే వారి నుంచి 90 బైక్‌లు, ఆరు కార్లు, రెండు ఆటోలు, 58 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని 73 మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బైక్‌లపై ఇష్టానుసారంగా తిరిగినా, కాలనీ వాసులకు ఇబ్బందులు కలిగించినా, గొడవలు సృష్టించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 31న స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. యాక్సిడెంట్ ఫ్రీ, ఇన్సిడెంట్ ఫ్రీ నల్లగొండగా చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రాజు, ఎస్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తు చేసుకోని వారు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంపీడీవో, మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకొని అధికారుల సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా వివిధ కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీవో కార్యాలయంలో, మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి 31లోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 'ప్రజావాణి' ఫిర్యాదులను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. ఫిర్యాదుదారులు ఎక్కువ సార్లు తిరగకుండా పరిష్కారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలన్నారు. 'ప్రజావాణి'లో 66మంది ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఆర్వో అమరేందర్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

బీఆర్ఎస్ హయాంలో 2022-23లో అమృత్ స్కీం-2 కింద మంజూరైన రూ.216 కోట్ల పనులను నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్‌ను అఖిల పక్షం నాయకులు కలిసి విన్నవించారు. సోమవారం 1, 2, 3, 18, 19 వార్డుల ప్రతినిధులు సంబంధిత బ్రోచర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి ట్యాంకుల నిర్మాణం, టీయూఎఫ్ఐడీసీ కింద మంజూరైన రూ.55కోట్ల సిమెంట్ రోడ్ల పనులు, పానగల్ పచ్చల, ఛాయా సోమేశ్వరాలయం, ఉదయ సముద్ర ప్రాజెక్టు అభివృద్ధి, శిల్పారామం అభివృద్ధికి మంజూరైన రూ.139 కోట్లను దారిమళ్లించారని ఆరోపించారు. పట్టణంలో సిమెంటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అధ్వాన్నంగా ఉందని, నాణ్యతగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 3, 18, 19 వార్డులకు మంజూరైన రోడ్లు బురదమయంగా ఉన్నాయని, దారిపై మొరం పోయడం, హైమాస్ట్ లైట్లు, ఎల్ఈడీ లైట్లు వెంటనే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, వెంకట్‌రెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, ముశం దశరథ, జి.కిషన్, నిమ్మనగోటి శ్రీను, పెరిక యాదయ్య, శాగంటి రాములు, పేర్ల అశోక్, బొజ్జ యాదయ్య, బొజ్జ వెంకన్న, వెంకటేశ్, గిరి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

గుండ్రాంపల్లి గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

చిట్యాలరూరల్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరిగిన బుక్ ఫెయిర్‌కు వచ్చిన పుస్తకాలను చిట్యాల మండలం గుండ్రాంపల్లిలోని గ్రంథాలయం సమాచార కేంద్రానికి బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకూబ్ సోమవారం అందజేశారు. బుక్‌ఫెయిర్‌కు సుమారు వివిధ రకాల 250 పుస్తకాలు రాగా, ఆ పుస్తకాలను గ్రామీణ ప్రాంతాల్లోని గ్రంథాలయానికి ఇస్తే ఉపయోగపడతాయని యాకూబ్ నిర్ణయించారు. ఈ మేరకు గుండ్రాంపల్లి గ్రంథాలయానికి సుమారు 250 పుస్తకాలను గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ కార్యదర్శి ఆర్.వాసు, పి.నారాయణరెడ్డి, ఆందోజు నాగభూషణం, పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న కవి యాకూబ్

విషం వెదజల్లే కంపెనీలు పెడితే సహించం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

మునుగోడు రూరల్, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పచ్చని పల్లెలపై కాలుష్యం వెదజల్లే ప్రైవేట్ ఫార్మా కంపెనీలు, కోళ్ల పరిశ్రమలు పెడితే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కోతులారం గ్రామంలో నివాసాల పక్కనే కోళ్ల పరిశ్రమ ఏర్పాటుపై గ్రామ ప్రత్యేక అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. ఈ సభలో జాజుల మాట్లాడుతూ ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ అధికారులు వ్యవహరించాలని, ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కోతులారంలోనే కాదు నియోజకవర్గంలో ఎక్కడ విషాన్ని వెదజల్లే ఫార్మా కంపెనీలుగానీ, కోళ్ల పరిశ్రమలుగానీ పెడితే తాము వ్యతిరేకిస్తామన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వట్టికోటి శేఖర్, గ్రామ కార్యదర్శి బాబు, మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, జక్కులి లోకేష్, జాజుల వెంకటేష్, పందుల అంజయ్య, వట్టికోటి వెంకటేష్, గురిజా నర్సింహగౌడ్, జాలబచ్చి ప్రసాద్‌యాదవ్, పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

కళాశాలలు కలేనా?

▸▸ కొండమల్లేపల్లిలో జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఏళ్లుగా నిరీక్షణ ▸▸ చదువుకు దూరవుతున్న పేద విద్యార్థులు

కొండమల్లేపల్లిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు ఏళ్ల తర బడి కలగానే మిగిలిపోయింది. జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే లేక ఉన్నత విద్యకు దూర మవుతున్నారు.
- (ఆంధ్రజ్యోతి,కొండమల్లేపల్లి)


కొండమల్లేపల్లి మండలకేంద్రం

2016 సంవత్సరంలో 26 గ్రామ పంచాయతీలతో కొండమల్లేపల్లి మండలంగా ఏర్పడింది. హైదరా బాద్-నాగార్జునసాగర్, కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై నాలుగు రోడ్ల కూడలి కలిగి ఉండటంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించేందుకు వస్తుంటారు. జాతీయ, రాష్ట్ర రహదారి కావడంతో పీఏపల్లి, నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు వివిధ మండలాల నుంచి విద్యార్థులు కొండమల్లేపల్లి పాఠశాలలో విద్యను అభ్యసిస్తుంటారు. కొండమల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు ఉండటం వల్ల 10 తరగతి పూర్తయిన విద్యార్థులు జూనియర్ కళాశాల లేకపోవడంతో ఉన్నత విద్యకు దూర భారం కావడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లలేక ప్రైవేటు కళాశాలలకు వెళ్లలేక ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభు త్వ కళాశాలలు ఏర్పాటుపై నాయకులు ఉన్నతా ధికారు లు దృష్టి సారిస్తే అనేక మంది పేద విద్యార్థులకు ప్ర యోజనం చేకూరుతుందని అభి ప్రాయం వ్యక్తమ వుతున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు సమస్యను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దృష్టికి తీసుకెళ్లి కొండ మల్లేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళా శాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



నాలుగు రోడ్ల కూడలితో పాటు జాతీయ, రాష్ట్ర రహదారి కావవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల వెంటనే మంజూరు చేయాలి. గతంలో కొండమల్లేపల్లిలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశాం. 2015లో కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో పాల్గొనడానికి వచ్చిన అప్పటి మంత్రి తన్నీరు హరీష్‌రావుకు కూడా వినతిపత్రం అందజేశాం. ఇప్పటికైన కొండమల్లేపల్లిలో డిగ్రీ, జూని యర్ కళాశాలను ఏర్పాటు చేయాలి.
-రమావత్ లక్ష్మణ్ నాయక్, కొండమల్లేపల్లి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు

పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు



కొండమల్లేపల్లిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు స్పందించి కొండమల్లేపల్లిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి.
-రమావత్ అంజినాయక్, కొండమల్లేపల్లి

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : డీఎస్పీ


పోలీస్ కిట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ అర్బన్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ రాజశేఖర్‌రాజు హెచ్చరించారు. వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ కిట్లు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో డీజేలకు అనుమతి లేదన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 31 నుంచి రాత్రి 10గంటల నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.పోలీస్ సిబ్బంది బాధితుల పట్ల మర్యాదగా, నేరాల పరిశోధనలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ చర్యలకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని డీఎస్పీ కోరారు. కార్యక్ర మంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐ సీఐ కరుణాకర్, నాగార్జున, ఎస్ఐలు శ్రీనివాస్, సైదిరెడ్డి, శ్రీనివాసనాయక్ ఉన్నారు.

మిర్యాలగూడ రూరల్ రెండో ఎస్ఐగా వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ అర్బన్, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ రెండో ఎస్ఐ వెంకటేశ్వర్లు సోమవారం విధుల్లో చేరారు. స్టేషన్ పరిధి అధికంగా ఉండడంతో పాటు నేరాల సంఖ్య ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు అదనపు ఎస్ఐని కేటాయించారు. దీంతో ఈనెల 26న బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు వ్యక్తిగత కారణాల దృష్ట్యా సెలవుపై వెళ్లి తిరిగి విధుల్లో చేరారు.

విద్యార్థులకు గురుకుల ఎంట్రెన్స్ పుస్తకాల పంపిణీ


గురుకుల ఎంట్రెన్స్ పుస్తకాలు అందిస్తున్న దాత సందీప్

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగుండ్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల 4వ తరగతి చదువు తున్న 12 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన దేవరకొండ సందీప్ సోమవారం గురుకుల ఎంట్రెన్స్ పుస్తకాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు దాత సందీప్ అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని సీట్లను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, హేము, రజిత, చైతన్య, రామారావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ గడువు పొడిగించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్

మిర్యాలగూడ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ గడువును మరో 15 రోజులు పెంచాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మిర్యాలగూడ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణకు తక్కువ గడువు ఇవ్వడంతో చాలా మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోలేక పోయారని అన్నారు. ప్రధానంగా పండుగలు, సెలవులు రావడం వల్ల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోలేదని అన్నారు. దరఖాస్తు గడువు ఈ నెల 31 వరకే విధించడం సరికాదని గడువును మరో పక్షం రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసం కార్యకర్తలను సిద్ధం చేయాలని, జనవరి 5లోగా సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో మండల కమిటీ నాయకులు కందుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడావత్ రవి నాయక్, జిల్లా నాయకులు చౌగాని సీతారాములు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి: ఐద్వా

మిర్యాలగూడ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):జిల్లాలో బస్సుల సంఖ్య పెంచి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు అరుణతో కలిసి సోమవారం స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికుల సంతకాలు సేకరించి డీఎంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల ఊర్మిళ, ఓగోటి పూలమ్మ, ధరావత్ మంగ, పల్లవి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి


మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిల్ సభ్యులు

మిర్యాలగూడ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మునిసిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులు సోమవారం నివాళులర్పించారు. సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేత్త, పాలనా సంస్కరణల పితామహుడు, పేదల పట్ల అమితమైన ప్రేమ కలిగిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని నష్టమని అన్నారు. అనంతరం సంతాప దినాల నేపథ్యంలో కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, గంధం రామకృష్ణ, సలీం, బంటు రమేష్, పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, నాగమ్మ, జయలక్ష్మి, సాధినేని స్రవంతి, కుర్ర చైతన్య, డీఈ వెంకన్న, టీపీవో సోమయ్య అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

చింతపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీవీపీ మండల కన్వీనర్ సన్నాయిల మహేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ... విద్యార్థుల జీవితాలతో చెలగాటు మాడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఉమామహేష్, శ్రీకాంత్ శివ, వంశీ, నసీర్, మధు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం : ఎస్ఎఫ్ఐ


దామరచర్ల మోడల్ స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

దేవరకొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగె వెంకటేష్ అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. 1970 డిసెం బరులో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. కార్యక్ర మంలో సంఘం నాయకులు ఇద్ది రాములు, మోహన్, దినేష్, శరత్, అపర్ణ, సౌజన్య, శ్రావణి, సంధ్య పాల్గొన్నారు.

● దామరచర్ల,(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోడల్ స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగాసమరశీల పోరాటాలు కొనసాగిస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ అవతరించిందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న, నరసింహ, నాగరాజు, అజయ్, జగన్, రవీందర్, విష్ణు, వాసు, చరణ్, రాజేష్, అంజలి, లల్లి, కావేరి పాల్గొన్నారు.

● మిర్యాలగూడ, (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జెండాను సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ ఆవిష్కరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు న్యూమాన్, నాయకులు అనిల్, బురాన్, సమీర్, దత్తు, కళ్యాణ్, కావ్య, నాగపుష్ప, స్పందన, కవిత పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జెండాను దేవరకొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్, వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇద్ది రాములు, కొర్ర దినేష్, రమావత్ శరత్, రోహిత్, పూజ, మంజుల, నందిని, సరస్వతి, చరణ్, వెంకటేష్, మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

● వేములపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జెండాను ఎస్ఎఫ్ఐ సంఘం డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ ఆవిష్కరించారు. 1 కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యుడు బురాన్, సోహెల్, పుట్ట సంపత్, మాతంగి కార్తిక్, సోమేష్, మహేష్, రాజు, స్వాతి, కావ్య, మణికంఠ, సాయి, చరణ్ పాల్గొన్నారు.

● హాలియా, (ఆంధ్రజ్యోతి): హాలియాలో ఎస్ఎఫ్ఐ జెండాను నాగార్జునసాగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్య క్ష, కార్యదర్శులు జగదీష్, కోరె రమేష్ ఆవిష్క రించారు. కార్యక్ర మం లో నాయకులు వర్షిత్, నాగరాజు, కార్తీక్, సంతోష్, అనిల్, సంపత్, నరేష్, అజయ్, వెంకన్న తదితరుల పాల్గొన్నారు.


మిర్యాలగూడ : ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్

మాజీ సర్పంచ్ జాన్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు : మంత్రి కోమటిరెడ్డి


జాన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

మాడ్గులపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం జాన్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో గ్రామంలో ఆయన మృతదేహాన్ని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వేర్వేరుగా సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి జాన్‌రెడ్డి పార్టీ కోసం, గ్రామాభివృద్ధి కోసం పనిచేశారన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని, పిల్లలను చదివించే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబసభ్యులకు రూ.లక్ష అందించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, నాయకులు వడ్డె సైదిరెడ్డి, వెంకన్న, నరేష్, సిద్దార్థరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.


రోడ్డు ప్రమాదంలో గాయపడిన సైదులును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

సైదులుకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కాగా ఇదే ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సైదులును మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సూది రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, తవిటి కృష్ణ, సింగం శివ, గాదె వివేక్‌రెడ్డి, గడ్డం ప్రభాకర్‌రెడ్డి, కాకరాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సమాజాన్ని మోసగిస్తున్న కాంగ్రెస్ : బీఆర్ఎస్

వేములపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన వెంటనే తెలంగాణ సమాజాన్ని మోసగించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ ఆరోపించారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను తక్షణమే రాష్ట్రంలో అమలు చేసి ప్రజా సంక్షేమానికి పాటు పడాలన్నారు. ఏడాది కాలంగా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు పెట్టుబడి సాయం లేక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు భరోసాలో భాగంగా కౌలు రైతులకు సైతం ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా అందించడంతోపాటు వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు సైతం వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కాంట్రగడ్డ రాజగోపాల్, పెదపంగ సైదులు, కట్టా వెంకటయ్య పాల్గొన్నారు.

సంతోషిమాతా ఆలయ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

చింతపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో గల సంతోషిమాతా ఆలయ వార్షికోత్సవాలను జనవరి 1 నుంచి 3 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వూరె లక్ష్మణ్ తెలిపారు. సోమవారం పూజలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రమణ మహర్షి జయంతి

చింతపల్లి, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్‌లో భగవాన్ రమణ మహర్షి జయంతిని సోమవారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆశ్రమంలో గణపతి పూజ, స్వస్తిపుణ్యావచనం, నిర్వహించారు. రమణ మహార్షి చిత్రపటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు అరుణాచలం స్వామి మాజీ సర్పంచి ఎండీ.సుభాన్, దెంది నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తులు

నిడమనూరు, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న స్వీపర్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు అర్హత కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో లావూరి వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పోస్టులకు మండలానికి చెందిన మహిళలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. స్వీపర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణతతో పాటు 18 నుంచి 45 ఏళ్ల వయసు గల వారు, నైట్ వాచ్‌ఉమెన్ పోస్టుకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండటంతో పాటు 18 నుంచి 45 ఏళ్ల వయసున్న వారు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. మహిళలు జనవరి 4వ తేదీలోగా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

బ్రాహ్మణభవన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

దేవరకొండ, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణభవన్ నిర్మాణానికి నిధులు కేటాయించి మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ వైద్యుల కృష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు కుర్మేటి రవి ప్రకాష్‌శర్మ అన్నారు. స్థానిక పాత శివాలయంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో గాదె కిషోర్‌శర్మ, సురభి ప్రభాకర్‌శర్మ, వెంకట్రావు, నరహరిరావు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి : సీపీఎం


దేవరకొండలో నిరసన తెలుపుతున్న సీపీఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, నేతలు

దేవరకొండ, డిసెంబరు30 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. దళితులపై దాడులు పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బిజిలి లింగయ్య, నల్ల శ్రీను, బొడిగె వెంకటేష్, జ్యోతి, నాగభూషణం, ముత్తయ్య పాల్గొన్నారు.

● మిర్యాలగూడ,(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రెమిడాల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, కందుకూరి రమేష్, కోడిరెక్క మల్లయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఆ సంఘం నాయ కులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం మండలాధ్యక్షుడు విడియాల రామయ్య మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల శేఖర్, కోశాధికారి మిరియా సత్యం, వీరమళ్ల పరమేష్, విడియాల భిక్షమయ్య, విడియాల వెంకటయ్య, విడి యాల శ్రీనివాస్, మంచాల బాబు, ఇడుకుళ్ల నాగేష్, బచ్చు జగనయ్య, దొడ్డి లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కిశోర్, ఉపేందర్, తిరుపతయ్య, మారం కృష్ణయ్య, గట్టు శ్రీను. ఉప్పల కోటి, వెంకటయ్య, శ్రీను, వెంకటేశం పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరడుగొమ్ము,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిర్వహిస్తున్నవైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు. మండలంలోని గుర్రపుతండా అలేఖ్య బంజారా పాఠశాలలో మలక్ పేట యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జెన్సికతో కలిసి ప్రారం భించారు. ఈ శిబిరంలో 300 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్ర మం లో ప్రధాన కార్యదర్శి సము ద్రాల ప్రభాకర్, జెర్సీ వనం భిక్షమయ్య, గాజుల రాజేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కర్నాటి పురు షోత్తం, రాముచౌహాన్, నీల బుచ్చయ్య, జంగయ్య, దినేష్, పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస్, శ్రీను, హరి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న యశోధ ఆసుపత్రి వైద్యులు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నాగార్జునసాగర్,డిసెంబరు30(ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ రాజశేఖర్ సోమవారం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా దుప్పట్లను అందజేశారు.

అనుముల మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

హాలియా, డిసెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనుముల మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం హాలియాలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా గుండెబోయిన నాగరాజుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా సంజీవరెడ్డి, కోశాధికారిగా యడవల్లి గురవయ్య, వివిధ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు చవ్వా వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ. లక్ష విరాళం

కొండమల్లేపల్లి, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఆంజనేయులు తన భార్య వేదం అరుణ జ్ఞాపకార్థం కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం రూ. లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు ఎఫ్‌డీ పత్రాన్ని సోమవారం ఎంఈవో నాగేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.